


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


మురిపిస్తున్న మిర్చి




సంపుటి : 14 | సంచిక : 27 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 24-01-2026 | పేజీలు :12 | వెల :03/-


# కౌలు రైతులకు ఇచ్చింది రూ.1490 కోట్లే

అమరావతి బ్యూరో



ఎస్ఎల్బిసి సమావేశంలో వెల్లడి. ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహమివ్వాలని సిఎం సూచన.రాష్ట్రంలో కౌలు రైతులు అత్యధిక సంఖ్యలో ఉండగా , వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు వారికి కేవలం రూ.1490 కోట్ల రూపాయల వ్యవసాయ రుణాన్ని మాత్రమే బ్యాంకర్లు ఇచ్చారు. సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం (ఎస్ఎల్బిసి)లో ఈ విషయం వెల్లడైంది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.2.96లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్లు, అందులో కౌలు రైతులకు రూ.1490 కోట్ల మేర రుణాలు ఇచ్చినట్లు వారు వివరించారు. ఇవిగాక ఎంఎస్ఎంఇలకు రూ.95,714 కోట్ల రుణం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఎం మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారని అన్నారు. ప్రభుత్వానికి విశ్వసనీయత ఉంటే తక్కువ వడ్డీకే రుణాలు వస్తాయని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల ప్రభుత్వ రుణాలను రీషెడ్యూల్ చేయించినట్లు చెప్పారు. ఈ చర్య వల్ల ప్రభుత్వానికి రూ.1108 కోట్ల మేర ఆదా అయిందని చెప్పారు. రెండు లక్షల కోట్ల రూపాయల వరకు ఇలా రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. ఎంఎస్ఎంఇలకు ప్రోత్సాహం అందించడంతోపాటు భారీగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. ఎస్సి, ఎస్టి, బిసిలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని, పేదలు ఎదుగుతారన్నారు.రుణాలివ్వాలని సూచించారు. కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. వన్ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నామ న్నారు. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నామని, రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు.

# అమెరికా సుంకాలతో సంక్షోభంలోకి జౌళి రంగం

న్యూఢిల్లీ :




అమెరికా విధించిన అధిక సుంకాల కారణంగా దేశ జౌళి రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశ టెక్స్‌టైల్ రంగాన్ని రక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. టెక్స్‌టైల్ రంగంలోని సంక్షోభంతో ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ముప్పును ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోషల్‌మీడియా ఎక్స్‌లో రాహుల్‌గాంధీ ఒక పోస్టు చేశారు. అలాగే, ఇటీవల హర్యానాలో ఒక వస్త్ర కర్మాగారాన్ని సందర్శించిన వీడియోను కూడా రాహుల్ గాంధీ షేర్ చేశారు. 'అమెరికా విధించిన 50 శాతం సుంకాలు, అనిశ్చిత దేశ వస్త్ర ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి' అని రాహుల్ తన పోస్టులో తెలిపారు. 'ఉద్యోగాలు కోల్పోవడం, ఫ్యాక్టరీ మూసివేతలు, తగ్గిన ఆర్డర్లు మన 'డెడ్ ఎకానమీ' యొక్క నిజం' అని రాహుల్ జోడించారు. అయినా ప్రధానమంత్రి పట్టించుకోవడం లేదని విమర్శించారు. '4.5 కోట్లకు పైగా ఉద్యోగులు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ మోడీ ఎటువంటి ఉపశమనం ఇవ్వలేదు. సుంకాల గురించి మాట్లాడ్డం లేదు. మోడీజీ, మీరు బాధ్యతయుతమైన పదవిలో ఉన్నారు. దయచేసి ఈ విషయంపై మీ దృష్టిని మళ్లించండి' అని రాహుల్ గాంధీ తెలిపారు.

# స్మార్ట్ మీటర్లతో బిల్లుల మోత

అమరావతి-

బలవంతంగా బిగిస్తున్న అధికారులు. రద్దు చేయాలని ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు డిమాండ్.స్మార్ట్ మీటర్లతో బిల్లులు అధికంగా వస్తున్నాయని ప్రజాభిప్రాయసేకరణలో పలువురు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రూ.3వేలు వచ్చే బిల్లు స్మార్ట్ మీటర్ల వల్ల రూ.30వేల వరకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన 2026-26 ఎఆర్ఆర్‌పై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్సి) ప్రజాభిప్రాయ సేకరణ మూడోరోజు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించింది. సిపిఐ నాయకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ వినియోగదారులు వ్యతిరేకిస్తున్నా అధికారులు స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని చెప్పారు. తమ పార్టీ కార్యాలయానికి తెలియకుండానే బిగించారని, ఇలా చేయకుండా విద్యుత్ సంస్థలకు ఎపిఇఆర్సి ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గీతం వర్సిటీకి ఆ భూమిని ఉదారంగా ఇవ్వడం చట్టవిరుద్ధం




| | |
|---|---|
| మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ – మధురవాడ జోన్ – టౌన్ ప్లానింగ్ విభాగం – విశాఖపట్నం రూరల్ మండలం తహసీల్దార్ వారు – ఎండాడ గ్రామం మరియు రుషికొండ గ్రామాలలో గల ప్రభుత్వ భూమి మొత్తం విస్తీర్ణం ఎకరాలు 54.79 సెంట్లు గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (GITAM) విశ్వవిద్యాలయం తరపున క్రమబద్ధీకరణ (Regularization) మరియు బదలాయింపు (Alienation) ప్రతిపాదనలకు సంబంధించి GVMC కౌన్సిల్ తీర్మానం (Resolution) కొరకు – సమర్పించుట – గురించి.<br>ఆర్.సి.నెం.1992/026/ఎసిపి-II/జె2 | టౌన్ ప్లానింగ్ మధురవాడ జోన్ |



రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ. రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి, సిసిఎల్ఎకు లేఖ.రుషికొండ, ఎండాడ గ్రామాల్లో గీతం యూనివర్సిటీకి అతివిలువైన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉదారంగా సమర్పించడం చట్టవిరుద్ధమని, సుప్రీం కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ తెలిపారు. ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, అందుకు బాధ్యులైన అధికారులపైనా, రాజకీయ నేతలపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.విజయలక్ష్మికి లేఖ రాశారు. ఆ విషయాలను మీడియాకు శుక్రవారం ఆయన వెల్లడించారు. ఈ లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారంఢ 'ప్రైవేట్ సంస్థ అయిన గీతం యూనివర్సిటీ వారు గతంలో 54.79 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు.

# రిపబ్లిక్ డే వేడుకల్లో తొలిసారిగా 'ఒగ్గుడోలు'



పల్లె వెలుగు

ఎముకలు కొరికే చలిలో 15 రోజులుగా సాధనచేస్తున్న కళాకారులు దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది.

# మంత్రి లోకేష్‌కు డిప్యూటి సిఎం పవన్ శుభాకాంక్షలు

పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో లోకేష్ తీసుకువస్తున్న వినూత్న మార్పులు భావి తరాలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పవన్ పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు లోకేష్ వేస్తున్న అడుగులు అభినందనీయమన్నారు. కేవలం విద్యారంగమే కాకుండా, ఐటీ మంత్రిగా రాష్ట్రంలో దిగ్గజ సంస్థల స్థాపనకు లోకేష్ చేస్తున్న కృషి యువతకు కొత్త ఆశలు చిగురింపజేస్తోందని కొనియాడారు.

# ఇషాన్, సూర్యకుమార్ అదరహో



పల్లె వెలుగు

209 పరుగుల లక్ష్యం 15.2ఓవర్లలోనే ఉఫ్. రెండో టి20లో న్యూజిలాండ్‌పై టీమిండియా గెలుపు. రాయ్ పూర్: టి20లో టీమిండియా అదరగొడుతోంది. శుక్రవారం జరిగిన రెండో టి20లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు కేవలం 15.2ఓవర్లలోనే ఛేదించింది. ఛేదనలో భాగంగా 6 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయినా.. ఆ తర్వాత ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ అర్ధసెంచరీలతో రాణించి మ్యాచ్‌ను ముగించడం విశేషం. ఇషాన్ కిషన్(76; 32బంతుల్లో 11ఫోర్లు, 4సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్(82నాటౌట్; 37బంతుల్లో 9ఫోర్లు, 4సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరిద్దరూ క్రీజ్‌లో ఉన్నంతసేపు స్కోర్‌బోర్డు పరుగులు పెట్టింది.

# వేసవికి ఉస్తాద్ భగత్‌సింగ్



పల్లె వెలుగు

కథానాయకుడు పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా వచ్చే వేసవిలో విడుదల కానుంది. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే పవన్‌కళ్యాణ్ పాత్రపై షూటింగ్ పూర్తయినట్లుగా సమాచారం. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 23 లేదా 24 తేదీల్లో థియేటర్లలో విడుదల చేయటానికి నిర్మాతలు ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదినం



పల్లె వెలుగు జనవరి 23:-

ప్రతి విద్యార్థి ఉన్నత విద్యనభ్యసించేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎయిడెడ్ జూనియర్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు గారపాటి పుష్పరాజ్, టీడీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నారా లోకేష్ జన్మదినం సందర్భంగా స్థానిక సెయింట్ మార్బ్ లూథరన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎయిడెడ్ కళాశాలల అభ్యున్నతికి మంత్రి సేవలపై కొనియాడారు. విద్యాబుద్ధులపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తండ్రికి తగిన తనయుడిలా ప్రజాదరణ పొందుతున్నట్లు పలువురు టీడీపీ కూటమి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడియార స్థంభం కూడలిలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేశారు. అలాగే ఏరియా వైద్యశాలలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల పట్ల నిబద్ధతతో లోకేష్ పనిచేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తు తరాల నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ జనార్ధనరావు, మహిళ నాయకురాలు నాగేంద్రమణి, జనసేన నాయకులు గూడూరు శివరామప్రసాద్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మార్టూరు: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వెంకయ్య ఆశ్రమంలో టీడీపీ నాయకులు, పేదలకు, వద్దులకు అ న్నదానం చేశారు. అంతేగాకుండా వారికి స్వీట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిపాటి వెంకట్రావు, డి.రామకృష్ణ, మల్లి, పి.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.ఇంకొల్లులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాయలంలో కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ పర్చూరు ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పాలేరు రామకృష్ణ, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు వలేరు మార్క్, బేతపూడి సురేష్‌బాబు, పంగులూరి హనుమయ్య, రఫీ, చిలుకూరి శ్రీనివాసరావు, బోడెంపూడి సుబ్బారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

2

# పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

శనివారం 24-01-2026

## విభిన్న కథనాలతో పల్లె వెలుగు అందరి ముందుకు



**మహానంది, పల్లె వెలుగు**

విభిన్న కథనాలతో పల్లె వెలుగు దినపత్రిక అందరి ముందుకు వెళ్తుందని గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లె వెలుగు రిపోర్టర్ సయ్యద్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. పేదల గొంతుకగా,సమాజానికి సుపరిచితం,అంచెలంచెలుగా ఎదుగుతూ అన్నివర్గాల మన్నలను పల్లె వెలుగు పత్రిక పొందుతుందన్నారు.ప్రభుత్వ అభివద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలోను, అదేవిధంగా సమస్యలను తెలపడంలో వార్త కథనాలు అందిస్తుందన్నారు.ద

## ప్రజా సమస్యలను తెలపడంలో పల్లె వెలుగు పాత్ర కీలకం



**మహానంది, పల్లె వెలుగు**

ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలపడంలో, నిజాన్ని నిర్భయంగా, వెలుగులోకి తీసుకురావడంలో పల్లె వెలుగు పాత్ర కీలకమైందని తెలుగుదేశం పార్టీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లె వెలుగు మహానంది రిపోర్టర్ సయ్యద్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆమె ఆవిష్కరించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో పల్లె వెలుగు దినపత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఈ సమాజానికి మరింత సేవ చేస్తూ,రాబోయే రోజుల్లో మరింత అభ్యున్నతి చెందాలని ఆమె కోరారు.

## స్పెల్ బి పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 23:-**

బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న బండపల్లి అర్చన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 22న కడపలో జరిగిన జోనల్ లెవెల్ స్పెల్ బి కాంపిటీషన్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సంపాదించింది. ఈనెల 31వ తేదీన విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో అర్చన పాల్గొననున్నది. స్పెల్ బి పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బండపల్లి అర్చనను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ తో పాటు కళాశాల సిబ్బంది అభినందించారు.

## అక్షర క్షేత్రంలో వసంత పంచమి

**పల్లె వెలుగు జనవరి 23:-**

అక్షర క్షేత్రం కొలనుభారతికి భక్తులు పోటెత్తారు. వసంతపంచమి సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైల దేవస్థానం దత్తత తీసుకున్న అనంతరం తొలిసారిగా వసంత పంచమి వేడుకలు శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం శ్రీశైల దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ నేత మాండ్ర శివానందరెడ్డి ఆలయ సంప్రదాయం ప్రకారం తెల్లవారుజామున ఐదు గంటలకు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అమ్మవారు శ్రీశైలం నుంచి తెచ్చిన పట్టువస్త్రాల అలంకరణతోనే భక్తులకు దర్శనమిచ్చారు.

# పశు వైద్య శిబిరాలతో రైతులకు ప్రయోజనం





**మహానంది, పల్లె వెలుగు**

పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని పశు వైద్య కేంద్రం వద్ద డాక్టర్ శివానంద్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన, ఉచిత పశు వైద్య శిబిరాలను ప్రారంభించారు. పశు వైద్యులు డాక్టర్ శివానంద్ మాట్లాడుతూ..పశువుల ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పశువైద్య శిబిరాలను ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో పశువులకు నట్టల నివారణ,గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలను వేసి, ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం పాడి రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు చంద్రమోహన్, వెంకటసుబ్బారెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు విజయ్ వర్ధన్, మద్దిలేటి స్వామి, పశు వైద్య సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి






**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగర పరిధిలోని స్మశాన వాటికలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా సంబంధిత పారిశుద్ధ్య తనిఖీదారులు ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం 6వ వార్డు గడ్డ వీధిలోని అంఖబ్రస్తాన్ బటౌ స్మశాన వాటికను కమిషనర్ పరిశీలించారు. వచ్చే నెల బడేరాత్ సందర్భంగా స్మశానంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, నీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు, టిపిఈ స్వాతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, స్థానిక నాయకులు హకీం తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఎఫ్ఎంఈ పథకం కింద రోటీ మేకర్ యూనిట్ ప్రారంభం





**ఆహార శుద్ధి రంగంలో స్వయం ఉపాధికి విస్తృత అవకాశాలు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పీఎంఎఫ్ఎంఈ పథకం కింద ఏర్పాటు చేసిన రోటీ మేకర్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ప్రాంతంలో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో అల్ల రామిరెడ్డి ద్వారా ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆహార శుద్ధి రంగంలో నంద్యాల జిల్లాలో గణనీయమైన ప్రగతి సాధించబడుతోందని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ పథకం ప్రధాన లక్ష్యం “ఒక్కో ఇంటి నుంచి ఒక చిన్న పారిశ్రామికవేత్తను తయారు చేయడం” అని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధిదారులకు యూనిట్ వ్యయంపై 35 శాతం సబ్సిడీతో పాటు, బ్యాంకుల ద్వారా 90 శాతం వరకు రుణ సౌకర్యం కల్పించబడుతుందని, లబ్ధిదారుడు కేవలం 10 శాతం మాత్రమే స్వంత వాటాగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ పథకం ద్వారా రోటీ మేకింగ్ యూనిట్లతో పాటు ఐస్‌క్రీమ్ తయారీ, పచ్చళ్ల తయారీ, బేకరీలు, నూడుల్స్ తయారీ, పానీపూరి తయారీ వంటి వివిధ రకాల ఆహార శుద్ధి యూనిట్లను ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేవలం తయారీ దశకే పరిమితం కాకుండా, బ్రాండింగ్, మార్కెటింగ్, మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ఈ పథకం ద్వారా పూర్తి స్థాయి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నంద్యాల జిల్లాలో మొత్తం 188 యూనిట్లకు మంజూరు లభించగా, వాటిలో 70 యూనిట్లు ఇప్పటికే గ్రౌండ్



అయ్యాయని, అదనంగా మరో 50 మంది లబ్ధిదారులను గుర్తించామని తెలిపారు. ఈ పథకాన్ని వ్యక్తిగత లబ్ధిదారులతో పాటు స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 23:** గిరిజన ప్రాంతాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించరాదని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పీవీపీ వెంకటప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు కొత్తపల్లె బండి ఆత్మకూరు మండలాలకు చెందిన గిరిపుత్రులతో వెలుగోడులో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడీఏ అధికారి వెంకట శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ, చెంచుగూడెంలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి వచ్చినప్పుడు వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బండి ఆత్మకూరు మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్



సభ్యుల దృష్టికి తెచ్చారు. ఈర్నపాడు గ్రామంలోని నాయుని చెరువు ప్రాంతంలో ఉన్న గిరిజనులు తమ సమస్యలను ఏకరు పెట్టారు. తమ ప్రాంతంలో సిమెంటు రోడ్డు లేవని మంచినీటి సౌకర్యం కూడా లేదని ఫిర్యాదు చేశారు. చిన్నదేవరాపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపు రెడ్డి కుంట చెంచులు కూడా తమ సమస్యలను కమిషన్ సభ్యుడితో చెప్పుకున్నారు. తమ పొలాలకు సంబంధించి బోర్లను మంజూరు చేయవలసిందిగా అభ్యర్థించారు కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు కూడా లేవని వాటిని కూడా మంజూరు చేయించాలని కోరారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప వెంటనే స్పందించారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు అందరూ 10 రోజులకు ఒకసారి గిరిజన ప్రాంతాలను సందర్శించి వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కొత్తపల్లి వెలుగోడు బండి ఆత్మకూరు మండలాలకు చెందిన వైద్యాధికారులు డిప్యూటీ ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కృషిగాయత్రిలో వసంత పంచమి వేడుకలు

**కేసముద్రం, జనవరి 23(పల్లె వెలుగు):** వసంతి పంచమి సందర్భంగా శుక్రవారం చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని కృషి గాయత్రి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇది చాలా ప్రత్యేకమైన పూజా అని, ఈ వసంత పంచమిని శ్రీ పంచమి అని కూడా అంటారని, ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే వారికి విద్యాబుద్ధులు వికసించి భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు చేరుకుంటారనే నమ్మకం ప్రజల్లో ఉందని కరస్పాండెంట్ మోడెం రవీందర్ గౌడ్ తెలిపారు. అందుకే వసంతపంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు



ఉత్సాహం చూపుతారని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులతో సంగీత సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి గ్రాయత్రి విద్యాలయ ప్రిన్సిపాల్ మోడెం శోభరాణి, ఇంచార్జి



జన్ను రాకేష్, ఉపాధ్యాయురాళ్లు సరస్వతి, స్రవంతి, స్పందన, కవిత, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు





**కేసముద్రం, జనవరి 23 (పల్లె వెలుగు)::** కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని సమత ఇంటిగ్రేటెడ్ ప్లేవే పాఠశాలలో శు క్రవారం వసంత పంచమిని పునరస్కరించుకొని సరస్వతి మాత పూజ, అభిషేకం, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు అనంతరామయ్య ఆచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులు, స్కూల్ పిల్లలు సరస్వతి మాత శ్లోకాలు వల్లే వేస్తూ సరస్వతి మాత గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాణాల నాగరాజు మాట్లాడుతూ సరస్వతి మాత కృపా కటాక్షాలు ప్రతి ఒక్క విద్యార్థి మీద ఉండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా ఈ సంవత్సరం నర్సరీలో అడ్మిషన్ పొందే ప్రతి ఒక్క విద్యార్థికి పూర్తిగా ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండితుల కరుణాకర్ రావు, బేబీ సరోజినీ, అల్లం జ్యోతి, ముత్యాల ప్రజ్ఞ శ్రీ, లలిత, పద్మ, సిమ్రాన్, భాగ్యలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళితుల భూములను గోల్మాల్ చేస్తున్న రెవెన్యూ అధికారుల పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు




**పోరుమామిళ్ల జనవరి 23 ( పల్లె వెలుగు)** పోరుమామిళ్ల మండలం లోని రంగసముద్రం, పులివీడు, బొప్పాపురం,చెన్నారెడ్డిపేట, చిన్న ఎర్రసాల దళితులకు చెందిన భూములన్నియు రెవెన్యూ రికార్డులను తారుమారు చేస్తున్నారని. దళిత రైతులు చాలామంది వారి బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగినది. కొంతమంది వీఆర్వోలు కేవలం దళితులకు చెందిన భూములను రికార్డులను తారుమారు చేసి మరొకరికి కట్టబెట్టుతున్నారని. భూములకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు దౌర్జన్యంగా భూములపై రాత్రికి రాత్రికి దున్ని దళితులు వేసుకున్న కంచెలను పీకిపడేస్తున్నారని. ఆవేదన చెందుతున్నారు చాలా కాలం నుండి కుటుంబ పెద్దలు చనిపోతే వారి పేరున ఉన్న భూమిని భార్యకు. మార్చుమని కొన్ని సంవత్సరాల నుండి తిరుగుతున్న అవి పట్టించుకోరు అక్రమంగా ఆన్లైన్ మాత్రం వెంటనే జరిగిపోతున్నాయని పేదలకు మాత్రం జరగడంలేదని.. వీటి పైన ఎన్నోసార్లు మండలం తాసిల్దార్ వారికి తెలిపిన ఫలితం లేదని నష్టపోయిన దళితులకు చెందిన వారు ఆవేదన చెందుతున్నారు. గతంలో రికార్డులలో లేకపోయినా ఈ గ్రామాలలో రికార్డులు ఉన్నట్లు రాయించి మా భూములను లాగేసుకుంటున్నారని గ్రీన్ ఫీల్డ్ హైవే కు దళితులకు చెందిన భూములు పోయిన వారికి నష్టపరిహారం రాదు. భూములు రోడ్డుకు పోకుపోయిన వారికి మాత్రం భారీగా నష్టపరిహారం వస్తుంది ఇది ఎక్కడి న్యాయం అని అడుగుతున్నారు లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి నష్టపోయిన వారికి. కాకుండా భూమి లేని వారికి మాత్రం భారీగా డబ్బులు రాబడుతున్నారు.. జిల్లా కలెక్టర్ వీటిపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకొని పోరుమామిళ్ల మండలం లోని పైన తెలిపిన గ్రామాల్లోని దళితులకు న్యాయం చేయాలని తెలిపారు.

# జనవరి 25 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

### 17 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల కు రామకృష్ణ డిగ్రీ కళాశాల శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియం లో నంద్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్. రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ కు 9010451585 సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులు స్వయం ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి

### -డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం




**నంద్యాల బ్యూరో. జనవరి 23 (పల్లె వెలుగు):** నంద్యాల నెరవాడలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంత్రెప్రెన్యూర్షిప్ థ్రౌగ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా పరిశ్రమల శాఖ ముఖ్య అధికారి సి. హెచ్. చంద్రశేఖర్ రావు ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి స్వయం ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య వక్త చంద్రశేఖర్ రావు విద్యార్థులను ఉద్దేశించి చిన్న తరహా పరిశ్రమల ప్రాధాన్యత, పరిశ్రమల రకాలు, పరిశ్రమలను ఎలా స్థాపించాలి, సరైన పరిశ్రమను ఎలా ఎంపిక చేసుకోవాలి, అవసరమైన వనరులను ఎలా సమకూర్చుకోవాలి, అలాగే ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు, బ్యాంకు రుణాలను ఎలా పొందాలి అనే అంశాలపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ కోఆర్డినేటర్లు డా. వీరేష్, రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.?

# మండల ఎంఈఓ గా వెంకటస్వామి రెడ్డి



**రుద్రవరం. పల్లె వెలుగు:** మండల ఇన్చార్జి ఎంఈఓ గా శుక్రవారం వెంకటస్వామి రెడ్డి బాధ్యతలను చేపట్టారు. గతంలో రుద్రవరం ఎంఈఓ గా వీర రాఘవయ్య విధులను నిర్వహించేవారు. ఈయన స్థానంలో సంబంధింత ఉన్నతాధికారులు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామి రెడ్డిని ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శాలువలు వేసి పూలమాలతో అభినందనలు తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శనివారం 24-01-2026

## సంత జూటూరులో ప్రైవేటు క్లినిక్ ల తనిఖీ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 23:**
బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని ప్రైవేటు క్లినిక్లను నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. క్లినిక్కులతోపాటు ఓ మెడికల్ స్టోర్ లోని మందులను కూడా వైద్యాధికారి పరిశీలించారు. సామాన్య ప్రజలకు ఇచ్చే మందులతో పాటు పశుసంవర్ధక శాఖకు చెందిన మందులను కూడా మందుల దుకాణంలో అమ్ముతూ ఉండటంతో వాటిని కూడా పరిశీలించారు. మందులకు కాలపరిమితి ఉందా లేదా అన్న విషయాలపై కూడా వైద్యాధికారి మందులను పరిశీలించారు. ప్రజలకు అధిక మోతాదు తో కూడిన మందులను ఇవ్వరాదని, ఇంజక్షన్లు కూడా వేయరాదని, క్లినిక్ నిర్వాహకులను వైద్యాధికారి హెచ్చరికలు జారీ చేశారు. క్లినిక్కుల తనిఖీలకు సంబంధించిన నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పంపడం జరుగుతుందని వైద్యాధికారి దినేష్ కుమార్ పేర్కొన్నారు.

## కీర్తి హాస్పిటల్ ఆధ్వర్యంలో అరుదైన శాస్త్ర చికిత్స







**కీసర,జనవరి 23, పల్లె వెలుగు దినపత్రిక.**
శుక్రవారం అరుదైన వ్యాధితో జీవితంపై విరక్తితో బాధపడుతున్న వ్యక్తికి నాగారంలోని కీర్తి హాస్పిటల్ వైద్యులు ఊపిరి పోశారు. వివరాలు ఇలా.కాప్రా మండలంలోని జెమ్మిగడ్డ ప్రాంతానికి చెందిన కిష్టయ్య (50),కొన్ని సంవత్సరాలుగా మూత్ర విసర్జన సమయంలో అనేక ఇబ్బందులు పడుతూ,గురువారం నాగారం కీర్తి ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ అయ్యాడు, హాస్పిటల్ డాక్టర్ నవీన్ గౌడ్,ఆధ్వర్యంలో బాధితుడికి వైద్యపరీక్షలు నిర్వహించగా కిడ్నీలు చెడిపోయి మూత్రసంచిలో పెద్దరాయి ఏర్పడిందని నిర్ధారణకు వచ్చారు.బాధితునికి డా.దీపక్ బచ్చు(యూరాలజిస్ట్)డా.రంజిత్ (యండి, అనస్థీషియా)డా.ప్రవీణ్ గౌడ్ (జనరల్ సర్జన్) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సుమారు మూడు గంటలు శాస్త్ర చికిత్సలు చేసి క్రికెట్ బంతి సైజులో ఉన్న300 గ్రాముల రాయిని తొలగించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,కిడ్నీలోని రాళ్ళు భరించలేని నొప్పిని కలిగిస్తాయి,దీని ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతింటాయి బాధితునికి కిడ్నీ చేడి పోవడంతో మూత్ర నాళం ద్వారా మూత్ర విసర్జన జరిగి మూత్ర సంచి ప్రాంతంలో పెద్ద రాయి ఏర్పడిందని,ఇలా రాయి ఏర్పడడం చాలా మందిలో కొందరికి ఇలా జరుగుతుందని దానిని తొలగించడం చాలా అరుదని ఆయన తెలిపారు.ఈ ఆపరేషన్ లో కీర్తి హాస్పిటల్ డైరెక్టర్ సత్యం గౌడ్,హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ దేవాలయంలో అక్షరాభ్యాసం





**నంద్యాల జనవరి 23 (పల్లె వెలుగు ):**
కశెట్టి సుబ్బమ్మ మరియు బాలాజీ మర్చంట్స్ కమిటీ దేవాలయంలో మొట్టమొదటిసారిగా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ తెలిపారు.ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో 30 మంది చిన్నారుల చేత అక్షరాభ్యాస కార్యక్రమము చేయించారు .వాసవి వనితా ప్రకృతి క్లబ్. సహకారం అధ్యక్షులు సుష్మ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి కోశాధికారి గౌరీ గవర్నర్ లింగం నాగ శైలజ రీజనల్ చైర్ పర్సన్ శ్రీ లక్ష్మీ దేవస్థానం ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్,దేసు చరణ్ దాస్ గుప్తా ప్రధాన కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ సహాయక కార్యదర్శి నల్లగట్ల నరసింహ రావు కమిటీ సభ్యులు కూరాకు కృష్ణమూర్తి,తేజ తదితరులు పాల్గొనడం అయినది.పిల్లలకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి పలకలు, బలపాలు ప్రసాద వితరణ చేయడమైనది.

## పల్లె వెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన క్లస్టర్ ఇన్‌చార్జ్ జనార్ధన ఆచారి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా నిలవాలని 'పల్లె వెలుగు' క్లస్టర్ ఇన్‌చార్జ్ జనార్ధన ఆచారి అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో పల్లె వెలుగు పత్రిక నూతన సంవత్సర (2026) క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన ఆచారి మాట్లాడుతూ.. పల్లె వెలుగు పత్రిక అనతి కాలంలోనే పాఠకుల మన్ననలు పొందిందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికా సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. నాణ్యమైన వార్తలతో, నిష్పక్షపాతంగా వార్తా కథనాలను అందిస్తూ పత్రిక మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సమస్యలపై పల్లె వెలుగు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు బ్యూరో నాగేంద్రుడు, జిల్లా స్టాపర్ మల్లికార్జున మరియు ఇతర పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ విక్రమ సింహ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
స్థానిక నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం 'పల్లె వెలుగు' నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ, పల్లె వెలుగు పత్రిక ప్రతినిధులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.సమాజ హితం కోరే వార్తలకు ప్రాధాన్యతనివ్వాలి: సీఐ ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ మాట్లాడుతూ.. సమాజ గమనాన్ని ప్రతిబింబించేలా వార్తా పత్రికల పనితీరు ఉండాలని ఆకాంక్షించారు. పల్లె వెలుగు పత్రిక గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల గొంతుకగా నిలవాలని ఆయన కోరారు."శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు యంత్రాంగానికి, ప్రజలకు మధ్య పత్రికలు ఒక వారధిలా పనిచేయాలి. వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు చేరవేస్తూ, నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని పల్లె వెలుగు కొనసాగిస్తుందని ఆశిస్తున్నాను." విక్రమ సింహ, సి.ఐ (నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్) పాల్గొన్న ముఖ్యులు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పల్లె వెలుగు బ్యూరో నాగేంద్రుడు, జిల్లా స్టాపర్ మల్లికార్జునతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పత్రికా యాజమాన్యం చేపట్టిన ఈ ప్రయత్నాన్ని సీఐ అభినందించగా, పత్రిక ప్రతినిధులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లోకేష్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకుడు, స్వర్ణాంధ్ర స్థాపనకు కృషి చేస్తున్న నాయకుడు నారా లోకేష్




జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ వి ఆర్ ప్రసాద్ మరియు మాజీ కౌన్సిలర్ వాకా శివ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కొరకు సేవా కార్యక్రమంగా అన్నదానాన్ని నిర్వహించారు.

## ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని 2011 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బందితో కలెక్టర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉంటామని; మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, చేర్పులు–తొలగింపులు, మార్పులు, తప్పుల్లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంపు కోసం తీసుకోవాల్సిన చర్యలు, అలాగే 1819 సంవత్సరాల వయస్సు గల యువత ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**ఈడిగ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరుకు 100 బైకులతో ర్యాలీ. కేక్ కట్ చేసిన ఈడిగ రాజేంద్ర గౌడ్.**

హొళగుంద పల్లె వెలుగు జనవరి22

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ జన్మదిన వేడుకలు స్థానిక శ్రీ సిద్దేశ్వర రైస్ మిల్లులో టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు. హొళగుంద టీడీపీ యువ నాయకుడు ఈడిగ రాజేంద్ర గౌడ్ శుక్రవారం తెలిపారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు 100 బైకులతో ఆలూరుకు ర్యాలీగా వెళ్ళినట్లు వారు తెలిపారు. అనంతరం రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి వైకుంఠం జ్యోతి తోనే సాధ్యం అని కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ తన సత్తా ఏమిటో చాటారన్నారు. భవిష్యత్తు రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్య భూమికను పోషిస్తారని పేర్కొన్నారు. నారా లోకేష్ పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, పసుపు జెండాలతో వంద బైకులతో ఆలూరుకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని అయ్యప్ప, వెంకట్ గిరి, దిడ్డి తిక్క స్వామి,ఈడిగ లక్ష్మీనారాయణ గౌడ్, మైనార్టీ నాయకుడు ఆదాం, మొయిన్ బోయ మల్లి,ఆలూరు వలి బాషా, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు మల్లి, బుడగజంగల రామాంజిని, సిద్దు,శాలి అమాన్, బకాడి వీరేష్,గజ్జెహళ్లి అలాం, దుర్గ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరం.. భద్రతకు చేరువం







**-విద్యార్థులతో 'సే నో టు డ్రగ్స్' ప్రతిజ్ఞ చేయించిన నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ**

**-మహిళల భద్రతపై అవగాహన.. హెల్ప్‌లైన్ నంబర్లపై చైతన్యం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

మహిళల భద్రతకు జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, విద్యార్థులు మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, శుక్రవారం కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' మరియు 'మహిళా భద్రత'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్రమత్తతే రక్షణ కవచం. ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ఏవైనా సమస్యలు ఎదురైతే భయం వీడి పోలీసులను ఆశ్రయించాలని కోరారు. ముఖ్యంగా డయల్ 100, 112, మరియు సైబర్ నేరాల కోసం 1930 నంబర్లను సంప్రదించాలని వివరించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా మత్తు పదార్థాల విక్రయాలు గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాలపై పోరు. అనంతరం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో "సే నో టు డ్రగ్స్" (ఝుఎ చీశీ ఎశీ ణతీబస్త్రం) అంటూ ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా, ఈగల్ బృందం సభ్యులు, గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు (+మీాఖ), నాలుగో పట్టణ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని వసతి గృహాల్లో టాయిలెట్లు మరియు త్రాగునీటి సౌకర్యాల మరమ్మతులకు కావలసిన ఎస్టిమేట్ లు సిద్ధం చేసి పంపండి





**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, అంబేద్కర్ గురుకులాలు, ాూా=జీజ, మరియు మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాలలో అవసరమైన టాయిలెట్, త్రాగు నీటి సౌకర్యాల మరమ్మతులకు సంబంధించిన ఎస్టిమేట్ లను సిద్ధం చేసి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ద్వారా పంపించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.. శుక్రవారం వివిధ సంక్షేమ శాఖలకు సంబంధించి వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న ఆదర్శ గ్రామాల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశమును క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి నెలా 30వ తేదీన మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు ప్రతి వారం హాస్టళ్లను సందర్శించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.నివాస్ యాప్ ద్వారా సంబంధిత తనిఖీలను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.. 10వ తరగతి విద్యార్థులలో తక్కువ మార్కులు వచ్చే (జ మరియు గ్రేడ్) విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.. అన్ని సంక్షేమ వసతి గృహాలలో ఖచ్చితముగా ఒక నెల లోపు దోమల తెరలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వివిధ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.. ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం హాస్టళ్లలోని మెనూ భోజనం మరియు టాయిలెట్ల శుభ్రతకు సంబంధించిన ఫోటోలను వాట్సాప్ గ్రూపులో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెలలో జరగబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్ లోపు పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయాలని మరియు ఆన్‌లైన్‌లో డేటాను అప్‌డేట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు..సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రసున్న, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని రాధిక, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సబీహ పర్వీన్, గిరిజిన సంక్షేమ శాఖ అధికారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. మహిళ కూలి మృతి పలువురికి గాయాలు

పాణ్యం జనవరి 23 పల్లె వెలుగు :



మండలంలోని శాంతిరాం హాస్పిటల్ సమీపంలో శుక్రవారం సాయంకాలం ఆటో బోల్తా పడిన సంఘటనలో పాణ్యం గ్రామానికి చెందిన గుడిపాటి పెద్దక్క (61) మృతి చెందింది.స్థానికులు పోలీసుల వివరాల ప్రకారం కూలి పనులు ముగించుకుని సాయంకాలం తిరుగు ప్రయాణంలో ఆటో కూలీలతో వెళ్తుండగా శాంతిరాం హాస్పిటల్ సమీపంలోని జాతీయ రహదారి - 40 పై ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో మృతి చెందిన మహిళతో పాటు ఐదు మందికి స్వల్ప గాయాలు అయ్యాయి.గాయపడ్డ వారిని సమీపంలోని శాంతిరాం హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు

**సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ కి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గమ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

## ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు



దొర్నిపాడు జనవరి 23 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడుమండలంలోని చాకరాజు వేముల గ్రామానికి చెందిన టిడిపి నాయకులులింగుట్ల వెంకట నాయుడు గంగవరం కృష్ణారెడ్డి, గోపాల్ నాయుడు, బూసి రెడ్డి భాస్కర్ రెడ్డి,తదితరులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా టిడిపి పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు చేసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కిశ్రమిస్తున్న మా ప్రియతమ యువ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్ ,సాంకేతిక మానవ వనరులు విద్యాశాఖ మాత్యులు అయిన లోకేష్ కుహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు, వారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఎండూరి మహేష్ తిమ్మరాజు, శీను, పాములేటి రమణ ,తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1 RNI-APTEL/2012/46499
శనివారం 24-01-2026

# భగ్గుమన్న రాజకీయ విభేదాలు

## ఎమ్మెల్యే పర్యటన రద్దు

**బండిఆత్మకూరు పల్లె వెలుగు జనవరి23:**
బండి ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీలో రాజకీయ విభేదాలు భగ్గుమన్నాయి. ఒక రోడ్డు నిర్మాణ విషయంలో భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం హాజరవుతారని నిర్ణయం జరిగింది. గ్రామంలోని అశ్వర్థ నారాయణ దేవాలయం నుండి కుందూ నది వరకు రోడ్డు వేసేందుకు గాను ఎమ్మెల్యే ఎనిమిది లక్షల రూపాయలను మంజూరు చేశారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోడ్డు ఏర్పాటుకు గాను నిధులు మంజూరైనప్పటికీ స్థానికులు కొందరు అడ్డగించడం వల్ల రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ప్రస్తుతం ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ మళ్లీ ఆటంకం ఏర్పడవచ్చునని అందరూ భావించారు. అయితే ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థానికులను రోడ్డు నిర్మించే విషయంలో ఒప్పించారు. రెండు రోజుల క్రితం ప్రత్యేకంగా ప్రోక్ లైనర్ ఏర్పాటు చేయించి రోడ్డును చదును చేసే కార్యక్రమానికి పూను కొన్నారు. ఈ రోడ్డుకు సిమెంటు రోడ్డు వేయించేందుకు గాను ఎమ్మెల్యే చేత భూమి పూజ చేయించేందుకు ప్రోగ్రాంను ఖరారు చేయించారు. అయితే ఈ రోడ్డు విషయంలో ఎమ్మెల్యే ఇక్కడికి వస్తే స్థానికుల నుండి ప్రతిఘటన ఏర్పడుతున్న సాకుతో అదే పార్టీకి చెందిన కొందరు నాయకులు భూమి పూజ కార్యక్రమానికి ఆటంకం కలిగించారు. మండల స్థాయి అధికారులు సైతం ఈ రోడ్డును పరిశీలించి వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే ప్రోగ్రామ్ను అధికారులు నాయకులు మరో ప్రాంతంలో ఖరారు చేయించారు. ఈ విషయం మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డికి ఆగ్రహం తెప్పించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని తాను రోడ్డు నిర్మాణానికి పూనుకుంటే, రద్దు చేయడం ఏమిటని నరసింహారెడ్డి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గ్రామంలో సంబంధం లేని వ్యక్తులు ఇక్కడికి వచ్చి పెత్తనాలు చేస్తే మేము ఎందుకని ప్రశ్నించినట్లుగా తెలుస్తోంది. ఒక దశలో తాను రాజకీయాలకు స్వస్తి చెప్తానని ఖరాఖండిగా చెప్పడంతో ఉన్నపలంగా బండి ఆత్మకూరులో ఎమ్మెల్యే ప్రోగ్రాం అనివార్య కారణాలవల్ల రద్దు అయినట్లుగా మండల పరిషత్ అధికారులు ప్రకటించారు. అయితే నరసింహారెడ్డి ఎవరితో వాగ్వాదానికి దిగారు అన్నది సస్పెన్స్. ఏదో జరిగింది అందువల్లే గ్రామంలో ప్రోగ్రాం రద్దు అయిందంటూ ప్రజలు చర్చించుకోవడం చర్చనీయాంశమైంది.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**-భవిష్యత్ నాయకుడు నారా లోకేశే**

**-తండ్రికి తగ్గ తనయుడు లోకేష్**

**-మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**



**ఆదోని ,పల్లె వెలుగు, జనవరి 23**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఆదోనిలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అధ్యక్షతన తెలుగు యువత నాయకులు మారుతి నాయుడు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక నిర్మల్ టాకీస్ ఆవరణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్త దాన శిబిరానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్త దాన శిబిరంలో పాల్గొనడం జరిగింది. అనంతరం భారీ కేకును మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, ఎమ్మెల్సీ బీటి నాయుడు ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే కాలానికి కాబోయే సీఎం నారా లోకేష్ అని వారు తెలిపారు వారు తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో తనదైన శైలిలో దూసుకుపోతున్నారని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువ మంత్రి నారా లోకేష్ అని ఆయన సేవలను కొనియాడారు. చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో స్థానిక జీవనజ్యోతి అనాధ ఆశ్రమంలో అనాధల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.. ముందుగా భారీ కేక్ తో సంబరాలు అంబరాన్ని అంటాయి. అనంతరం అనాధలకు బ్రెడ్ , పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు నాయకుడు నారా చంద్రబాబునాయుడు కుమారుడు నారా లోకేష్ అని ఆయన జోష్యం చెప్పారు. చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో తనదైన శైలి తో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. విద్యావంతుల చేతిలో రాష్ట్రము ఉంటే ఈ రాష్ట్ర ప్రజల బిడ్డల భవిష్యత్ మెరుగుపడుతుందని పేర్కొన్నారు. క్రైమ్ రేట్ ఉన్న వారిని అధికారంలోకి తీసుకొస్తే రాష్ట్రాన్ని మొత్తం క్రైమ్ రేట్ గా మార్చే పార్టీ జగన్మోహన్ రెడ్డి పార్టీకి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో వైభవోపేతంగా జరిగిన వసంత పంచమి వేడుకలు మరియు అక్షరాభ్యాస కార్యక్రమము









**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల పట్టణంలోని స్థానిక పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో ఈరోజు అనగా శుక్రవారము వసంత పంచమి మరియు అక్షరాభ్యాస కార్యక్రమములను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మణాచారి,కార్తీక్, ఫణీంద్ర పూజారులచేత మొదటిగా సరస్వతీ లక్ష్మీ గణపతి హోమం కూడా చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత హాజరై ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సరస్వతీ దేవి జన్మదినమైన మాఘ శుద్ధ పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించడం వలన చిన్నారులకు సకల విద్యలు ప్రాప్తిస్తాయని మన నమ్మకం ఉందని అన్నారు. మా బాల అకాడమీ పాఠశాలలో ప్రతి సంవత్సరము ఆనవాయితీగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నాము అన్నారు. భగవంతుని దీవెనలు మెండుగా అందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఇటువంటి దీవెనకరమైన కార్యక్రమమును ఏర్పాటు చేసినందుకు పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదములను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు: పసుపు సముద్రంలా మారిన పట్టణం





**●వేలాదిగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు**



**పోరుమామిళ్ల, జనవరి 23 ( పల్లె వెలుగు)**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల పట్టణం నేడు పండుగ వాతావరణంతో పసుపు వర్ణం దాల్చింది. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న విశాల ప్రాంగణంలో రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్‌పోర్ట్ డైరెక్టర్ రంతు, పోరుమామిళ్ల సింగిల్ విండో చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డి, ఎంపిటిసి కల్వకూరి రమణ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుంచి వేణుగోపాల స్వామి గుడి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైక్‌లతో, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ పట్టణ వీధులను మార్మోగించింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన నారా లోకేష్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసారు..తదనంతరం అన్ని పార్టీల నాయకులు, తెలుగు తమ్ముళ్లు కలసి నారా లోకేష్ 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సుమారు 40 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి లోకేష్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.అలాగే బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నితీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, ఫలాలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అందరి మనసులను హత్తుకుంది.ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలివచ్చి పాల్గొనడంతో పోరుమామిళ్ల పట్టణం పసుపు జెండాలతో, నినాదాలతో హోరెత్తింది. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్‌పోర్ట్ డైరెక్టర్ రంతు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల సింగిల్ విండో ఛైర్మెన్ కల్లూరు కృష్ణారెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, ఇమామ్ హుస్సేన్, రామ సుబ్బారావు, ఎంపీటీసీ కలవకూరి రమణ, మురుకూటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఈబీజీ అభిమానులు

**హోళగుంద పల్లె వెలుగు జనవరి23**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకోని హోళగుందలో పండుగ వాతావరణం నెలకొంది. లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గజ్జెహల్లి గ్రామ ఈబిజీ అభిమానులు భారీ ఎత్తున బైకుల ర్యాలీతో హోళగుందకు వెళ్లారు. అక్కడ కార్యక్రమంలో పాల్గొని టిడిపి యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఈబిజీ అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న గజ్జహల్లి ఈబీజీ అభిమానం రాజేంద్ర గౌడ్ అభినందించారు. అనంతరం రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రజలు, యువకుల సమస్యలపై గళమెత్తి నారా లోకేశ యువగళం పాదయా త్ర నిర్వహించి చరిత్ర సృష్టించారన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడి పనిచేస్తున్న నారా లోకేశకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహల్లి ఈబీజీ అభిమానులు అలం, శక్షవాలి, ఎర్రిస్వామి, శశావాలి ,హసేని, చాకలి రాజ, గాది పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**-ఈడిగ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలూరుకు 100 బైకులతో ర్యాలీ.**

**కేక్ కట్ చేసిన ఈడిగ రాజేంద్ర గౌడ్.**

హోళగుంద పల్లె వెలుగు జనవరి23

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ జన్మదిన వేడుకలు స్థానిక శ్రీ సిద్దేశ్వర రైస్ మిల్లులో టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు హోళగుంద టీడీపీ యువ నాయకుడు ఈడిగ రాజేంద్ర గౌడ్ శుక్రవారం తెలిపారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు 100 బైకులతో ఆలూరుకు ర్యాలీగా వెళ్ళినట్లు వారు తెలిపారు. అనంతరం రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి వైకుంఠం జ్యోతి తోనే సాధ్యం అని కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ తన సత్తా ఏమిటో చాటారన్నారు. భవిష్యత్తు రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్య భూమికను పోషిస్తారని పేర్కొన్నారు. నారా లోకేష్ పార్టీని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, పసుపు జెండాలతో వంద బైకులతో ఆలూరుకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని అయ్యప్ప, వెంకట్ గిరి, దిడ్డి తిక్క స్వామి,ఈడిగ లక్ష్మీనారాయణ గౌడ్, మైనార్టీ నాయకుడు ఆదాం, మొయిన్ బోయ మల్లి,ఆలూరు వలి బాషా, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు మల్లి, బుడగజంగల రామాంజిని, సిద్దు,శాలి అమాన్, బకాడి వీరేష్,గజ్జెహల్లి అలాం, దుర్గ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**పేద విద్యార్థులకు స్కూల్ కిట్లు, పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు నంద్యాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని, సామాజిక సేవా దృక్పథంతో పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు మరియు స్కూల్ కిట్లను మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం, యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ గారు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుపై లోకేష్ కి ఉన్న మక్కువను దృష్టిలో ఉంచుకుని, వారి పుట్టినరోజున పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఓటు విలువైనదే







**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఒక్క ఓటుతోనే ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపొందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. శుక్రవారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులచే కమిషనర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాక బాధ్యత సైతం అని, మతం, కులం, భాష, ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నైతికంగా ఓటు వేయడం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని తెలిపారు. ఈ ఏడాది "నా భారత్, నా ఓటు" అనే నినాదంతో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని, ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, నాగరాజు, సిబ్బంది షబానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**వసంత పంచమి అక్షరాభ్యాస**

**నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి.**

**50 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం**



హోళగుంద పల్లె వెలుగు జనవరి23



హోళగుంద నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం వైభవంగా జరిగింది. అదేవిధంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు దాదాపుగా 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు మంత్రోచ్చారణాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల యాజమాన్యం తరఫున అక్షరాభ్యాస కార్యక్రమానికి వచ్చినటువంటి చిన్నారులకు ఉచితంగా పలక బలపం అందించారు. అదేవిధంగా పూజా కార్యక్రమం వచ్చినటువంటి పెద్దలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో శుభదినం అని చెప్పారు. అదేవిధంగా భారతదేశం స్వాతంత్ర సంపాదించడంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి సుభాష్ చంద్రబోస్ యొక్క సేవలను కొనియాడారు.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అయినటువంటి కరస్పాండెంట్ బి మల్లికార్జున, హెడ్మాస్టర్ కే గోపీనాథ్ ,వైస్ ప్రెసిడెంట్ కె నాగప్ప, సెక్రెటరీ వి కొట్రేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కు పటిష్ట చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ,సచివాలయ మహిళా పోలీసులతో కలిసి సమావేశాలు నిర్వహించారు.ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని గ్రామాలను , పాఠశాలలను, కళాశాలలను సందర్శించారు. మహిళల భద్రత , రక్షణ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థినులకు సైబర్ నేరాలు, శక్తి యాప్, సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు.

# ప్రతి విద్యార్థి చేతి వ్రాత బాగా నేర్చుకోవాలి





గూడూరు పల్లెవెలుగు జనవరి 23

గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ చేతివ్రాత దినోత్సవం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రమేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్చార్జి హెచ్ఎం రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో చేతివ్రత అనేది చాలా ముఖ్యమైనదని చేతివ్రాత బాగున్నప్పుడు మార్కులు కూడా ఎక్కువగా రావడానికి అవకాశం ఉంటుందని, అందుకని ప్రతి విద్యార్థి చేతి వ్రాత బాగా నేర్చుకోవాలని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సారధి శర్మ మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయులు రాజశేఖరప్ప విద్యార్థుల యొక్క చేతివ్రాతను మార్చడానికి చేస్తున్నటువంటి ప్రయత్నాన్ని అభినందించారు. అనంతరం చేతివ్రాతలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి సాధించినటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయుల చేత బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్, అలీ భాష, సుబ్బరాయుడు,జ్యోతి,మేరీ మంజుల తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

శనివారం 24-01-2026


## నీలకంఠేశ్వర స్వామికి 56 కిలోల భారీ పంచలోహ గంట విరాళం



**గూడూరు పల్లెవెలుగు జనవరి 23**

ఆలయ అభివృద్ధిలో భాగంగా టీడీపీ యువ నాయకులు చెంచుల విజయ్ కుమార్ ఔదార్యం కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ఆశీస్సులతో గూడూరు పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా కీర్తిశేషులు చెంచుల లింగన్న కుమారుడు గూడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెంచుల విజయ్ కుమార్ తన భక్తి ప్రపత్తులనుచాటుకున్నారు. కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ఆశీస్సులతో, చెంచుల విజయ్ కుమార్ సుమారు లక్ష రూపాయల విలువ చేసే 56 కిలోల భారీ పంచలోహ గుడి గంటను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి పనులలో తనవంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు విజయ్ కుమార్ తెలిపారు. స్వామివారి సేవలో భాగస్వాములైనందుకు సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు నాగరాజు స్వామి,శివ స్వాములు,మరియు భక్తులు పాల్గొన్నారు. ఆలయానికి ఇంతటి విలువైన కానుకను అందించిన చెంచుల విజయ్ కుమార్‌ను పలువురు అభినందించారు.

## గూడూరు పట్టణంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**గూడూరు పల్లెవెలుగు జనవరి 23**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, కేడీసీసీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాలతో బస్టాండ్ సర్కిల్ నందు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు కె. రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసి మానవతా భావాన్ని చాటారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సింగిల్ విండో డైరెక్టర్ రేమాట వెంకటేష్, యువ నాయకుడు బోజుగు సృజన్, కౌన్సిలర్ మల్లాపు బుడ్డంగలి, మాజీ కౌన్సిలర్లు అడివేప్ప, పెద్ద చాంద్, కె. వీర కుమార్, నాగప్ప యాదవ్, వాల్మీకి దేవాలయం అధ్యక్షులు పుట్టపాశం బాబు, శివ, శివ మద్దిలేటి, తిమోతి, రఘు, కార్తీక్, రంగడు, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శెట్టి విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన బలిజ సంఘీయులు

**రుద్రవరం: పల్లె వెలుగు:**



రుద్రవరం మండలం, ఆలమూరు గ్రామములో అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా శుక్రవారం అహోబిలం కాపు, బలిజ కులస్తుల పాత అన్నసత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ని ఆళ్లగడ్డ నియోజకవర్గ బలిజ సంగీయులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీగారి నరసింహులు, సిద్ధి సత్యం, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, జింక వెంకటస్వామి, మైలేరి మల్లయ్య, నీలి రామారావు, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, డీలర్ మునయ్య, మద్రిపల్లె కృష్ణ, రామస్వామి, బావికాడి గుర్రప్ప, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో ‘ఎ’ గ్రేడ్ సాధించాలి







### -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కె.పి.ఐ లు) లో ప్రస్తుతం ‘బి’, ‘సి’ గ్రేడ్లలో ఉన్న ప్రభుత్వ శాఖలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి ‘ఎ’ గ్రేడ్ సాధించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శాఖల వారీగా నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖలకు కలిపి కేటాయించిన 312 పారామీటర్లలో ప్రస్తుత గణాంకాల ప్రకారం జిల్లాలో 30 శాఖలు ‘బి’ గ్రేడ్‌లో, 45 శాఖలు ‘సి’ గ్రేడ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు సమిష్టిగా కృషి చేసి తమ పనితీరును మెరుగుపరుచుకుని ‘ఎ’ గ్రేడ్ సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం ‘సి’ గ్రేడ్‌లో వ్యవసాయం, ఉద్యాన శాఖ, సెరికల్చర్, రిజిస్ట్రేషన్, ఫిషరీస్, ఫారెస్ట్, స్కూల్ ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్, పోలీస్ శాఖలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ‘బి’ గ్రేడ్‌లో ఆర్ అండ్ బి, హౌసింగ్, ఇండస్ట్రీస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖలు ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు తమ గ్రేడింగ్‌ను మెరుగుపరుచుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థూల ఉత్పత్తికి సంబంధించిన కీలక ఆర్థిక సూచీలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ సూచీల ఆధారంగానే జిల్లా అభివృద్ధి స్థాయిని అంచనా వేయబడుతుందని కలెక్టర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలులో తక్కువ శాతం నమోదైన విభాగాల్లో లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి నెలా 5వ తేదీ లోపు సంబంధిత హెచ్ఓడీలు స్వయంగా డేటాను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేషు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల “అపూర్వ“ సమ్మేళనం





**రుద్రవరం.పల్లె వెలుగు:**

రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1980-81 వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 45 సంవత్సరాల తర్వాత శుక్రవారం కలుసుకున్నారు. పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా అప్పటి వారి బాల్య స్మృతులను ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారు చదివిన స్కూల్లో తిరిగి కలుసుకోవడం చాలా ఆనందంగా భావించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా సైన్స్ మాస్టర్ సౌరి రెడ్డి మరియు తెలుగు మాస్టారు గంగిరెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలాఉద్దీన్ విచ్చేసినారు. వారిని శాలువాతో సత్కరించి మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలావుద్దీన్ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు భోజనాలు చేసేందుకు రేకుల షెడ్ తో వసతి కల్పించాలని కోరారు. తమ వంతు సహాయం అందచేస్తామని పూర్వ విద్యార్థులు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శెట్టి విజయ కుమార్, చంద్ర శేఖర్ రెడ్డి, గుండా నరసింహులు, పామన్న, రమణ, బాల పుల్లయ్య, పుల్లయ్య స్వామి వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె కు సంపూర్ణ మద్దతు

**బ్యాంకు ఉద్యోగులకు వారానికి 5 రోజులు పని విధానాన్ని అమలు చేయాల.**

**బ్యాంక్ ఉద్యోగులు సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు.**


**ఆదోని పల్లె వెలుగు జనవరి 23**



ఈరోజు ఆదోని పట్టణంలో ఉన్న ప్రభుత్వ బ్యాంకులన్నీ 27వ తేదీ దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్ని బ్యాంకులలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ గోపాల్ తిప్పన్న నాయకులు ఈరన్న లక్ష్మన్న వీరు మాట్లాడుతూ వారానికి బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని విధానం అమలు చేస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ ని డిమాండ్ చేయడం జరిగింది. రిజర్వ్ బ్యాంకు ఎల్ఐసి జిఐసి ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారానికి ఐదు రోజుల పని ఎప్పటి నుండో ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు ఉద్యోగులకు పని భారం పెరుగుతుందని సిబ్బంది తగ్గిపోతున్న ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ద్వారా తీసుకోవడం లేదని దీనివలన ఉన్నటువంటి ఉద్యోగులకు పని భారం పెరుగుతుందని అన్నారు. ఉద్యోగులకు కార్మికులకు ఉన్న చట్టపరమైన హక్కులలో కార్మిక వ్యతిరేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానం మార్చుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున బ్యాంకు మేనేజర్లు ఉద్యోగులు చేయు జనవరి 27వ తేదీ న్యాయమైన సమ్మె సమ్మెకు సిఐటియు ఉంటుందని బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంను సద్వినియోగం చేసుకోండి

**బేతం చెర్ల నగర పంచాయతీ కమిషనర్**




**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి( జనవరి 23 ):-**

బేతంచెర్ల నగర ప్రజలకు ఆంధ్ర ఎంటర్ప్రైజెస్ వారి సహకారంతో బేతంచర్ల ప్రజలు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకమును సద్వినియోగపరచుకోవాలని, దీనికి ఎటువంటి రుసుము గాని ఒక్క రూపాయి ప్రజలు ఎవరికి కూడా ఇవ్వవలసిన అవసరము లేదని ప్రజలకు బ్యాంకు ద్వారా లోన్స్ సౌకర్యం కల్పించి ఈ పథకం యొక్క సబ్సిడీని ఇప్పించి ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని కావున బేతంచర్ల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రకటన లో తెలిపారు.

# సరస్వతీ మాత అమ్మవారికి వసంత పంచమి వేడుకలు





**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి( జనవరి 23 ):-**
బేతంచెర్ల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాలలో పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ ఈ. ఎస్. మారుతీ కృష్ణన్, సెక్రటరీ మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 80 మంది హాజరయ్యారు. 66మంది పిల్లలకి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. పురోహితుడు శ్రీకాంత్ శర్మ అమ్మవారి కి వేదమంత్రాలు, శ్లోకాలతో అమ్మవారికి పూజ అభిషేకం నిర్వహించారు. సరస్వతి మాత ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని పి. మధుమోహన్ రెడ్డి దంపతులతో పురోహితుడు హోమం చేయించారు. లేపూరు రణధీర్ అక్షరబ్యాసం నిమిత్తము 100 పలకలు బహుకరించారు.

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా మస్తాన్నియామకం

**ప్రజాపవర్ ఎడిటర్ కు దక్కిన గౌరవం.**

**అభినందనలు తెలిపిన పలువురు పాత్రికేయులు**

**నంద్యాల బ్యూరో జనవరి 23 (పల్లె వెలుగు ):**
జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా 'ప్రజాపవర్' తెలుగు దినపత్రిక ఎడిటర్ మస్తాన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి.మస్తాన్ గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపిస్తూ, 'ప్రజాపవర్' పత్రిక ద్వారా జర్నలిజంలో తనదైన ముద్ర వేశారు.



ఆయన సీనియారిటీని, వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. కమిటీ సభ్యునిగా జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు.జిల్లా కమిటీ సభ్యునిగా నియమితులైన మస్తాన్‌కు పలువురు పాత్రికేయ మిత్రులు, వివిధ సంఘాల నాయకులు మరియు ప్రముఖులు అభినందనలు తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పాత్రికేయులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టుల హక్కుల కోసం పాటుపడతానని ఈ సందర్భంగా మస్తాన్ పేర్కొన్నారు.

## శివరామకృష్ణ విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు



**మహానంది,పల్లె వెలుగు**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శివరామకృష్ణ విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కరస్పాండెంట్ మల్లెల శీను ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కరస్పాండెంట్ శీను మాట్లాడుతూ.. వసంత పంచమి అనేది విద్యా దేవత శ్రీ సరస్వతి దేవిని పూజించే పవిత్రమైన రోజని తెలిపారు.ఈ రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే వారు చదువుపట్ల ఆసక్తి పెంచుకొని జ్ఞానవంతులుగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. వసంత పంచమి రోజున శ్రీ సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి కటాక్షాలతో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యమ రథసారధులు




దేశ వ్యాప్తంగా మహిళలందరినీ ఏకం చేసేందుకు 1981లో ఏర్పడిన ఐద్వా నాటి నుండి నేటి వరకు ఎన్నో ఉద్యమాలు నడిపింది. మహిళలు స్వేచ్ఛగా బతికేందుకు అనేక హక్కులు సాధించింది. ఆ హక్కులను కాపాడుకునేందుకూ పోరాడుతోంది. సమస్యలపై మహిళలను చైతన్యం చేసేందుకు అహర్నిశలూ కృషి చేస్తోంది. ఈ దిశగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘాన్ని నడిపించడంలో అనేక మంది నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేశారు. స్త్రీ సమానత్వ సాధనే లక్ష్యంగా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. నాటి నుండి నేటి వరకు ఐద్వాను నడిపినా.. నడిపిస్తున్న ఆ రథసారధుల సంక్షిప్త పరిచయం. సుశీలాగోపాలన్ 1930 నవంబర్ 27 జన్మించిన ఆమె 13 ఏండ్ల వయసులో తన రాజకీయ జీవితం ప్రారంభించారు. ఐదు దశాబ్దాలపాటు భారతదేశ వామపక్ష మహిళా ఉద్యమాన అత్యంత ముఖ్యమైన నాయకురాలిగా ఎదిగారు. చిన్న గ్రామాన కార్మికుల సభలో బెరుకు వక్తగా ప్రజాజీవితాన్ని ప్రారంభించిన ఆమె అతి తక్కువ కాలంలోనే ప్రజానేతగా ఎదిగారు. విద్యార్థిగా ఉద్యమ జీవితం ప్రారంభించిన ఆమె కార్మికవర్గ, ప్రజాతంత్ర ఉద్యమాల్లో గణనీయమైన పాత్ర నిర్వహించారు. పీచు పరిశ్రమలను పునరుజ్జీవింపజేయటం, ఇందులోని కార్మికుల పరిస్థితుల మెరుగు కోసం విశేషమైన కృషి సల్పారు. 1964లో మరరికులం నియోజకవర్గానికి జైలు నుండే పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత కాలంలో వాణిజ్య-పరిశ్రమల శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1981లో ఐద్వాకు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. విభిన్న తరగతులకు చెందిన స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పని చేశారు. కుటుంబ హింస, లైంగిక వేధింపులపై ఆమె నాయకత్వాన అనేక పోరాటాలు చేశారు. 2001 వరకు ఐద్వా అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించారు. మరణించేవరకు ఐద్వా పోషకురాలిగా ఉన్నారు.సుధా సుందరరామన్..చెన్నైలోని ఎథిరాజ్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో ఆంగ్ల సాహిత్య విద్యార్థిగా ఉన్నప్పుడు ఎస్.ఎఫ్.ఐ ఉద్యమాలపై ఆసక్తి పెంచుకున్నారు. గ్రాడ్యుయేషన్ తర్వాత మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ పూర్తి చేసి ఉపాధ్యాయురాలిగా కెరీర్‌ను ప్రారంభించారు. వివాహం తర్వాత హింసకు గురవుతున్న మహిళల రక్షణ కోసం పని చేయడం ప్రారంభించారు. కొంత కాలం తర్వాత ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఐద్వాలో పూర్తికాలం కార్యకర్తగా చేరారు. ఐదు దశాబ్దాలపాటు భారతదేశ వామపక్ష మహిళా ఉద్యమాన అత్యంత ముఖ్యమైన నాయకురాలిగా ఎదిగారు. చిన్న గ్రామాన కార్మికుల సభలో బెరుకు వక్తగా ప్రజాజీవితాన్ని ప్రారంభించిన ఆమె అతి తక్కువ కాలంలోనే ప్రజానేతగా ఎదిగారు. విద్యార్థిగా ఉద్యమ జీవితం ప్రారంభించిన ఆమె కార్మికవర్గ, ప్రజాతంత్ర ఉద్యమాల్లో గణనీయమైన పాత్ర నిర్వహించారు. పీచు పరిశ్రమలను పునరుజ్జీవింపజేయటం, ఇందులోని కార్మికుల పరిస్థితుల మెరుగు కోసం విశేషమైన కృషి సల్పారు. 1995లో తమిళనాడు రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2001 వరకు ఆమె ఆ బాధ్యతల్లో ఉన్నారు. చట్ట సభలల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తన గొంతు వినిపించారు. వివాహం తర్వాత హింసకు గురవుతున్న మహిళల రక్షణ కోసం పని చేయడం ప్రారంభించారు. కొంత కాలం తర్వాత ఉద్యోగాన్ని విడిచిపెట్టి ఐద్వాలో పూర్తికాలం కార్యకర్తగా చేరారు. ఐదు దశాబ్దాలపాటు భారతదేశ వామపక్ష మహిళా ఉద్యమాన అత్యంత ముఖ్యమైన నాయకురాలిగా ఎదిగారు. చిన్న గ్రామాన కార్మికుల సభలో బెరుకు వక్తగా ప్రజాజీవితాన్ని ప్రారంభించిన ఆమె అతి తక్కువ కాలంలోనే ప్రజానేతగా ఎదిగారు. 2004 నుండి 2013 వరకు ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు.

## రబీ పంట నమోదు తప్పనిసరి ఏడిఏ చెంగల రాయుడు

**వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**




**హోళగుంద పల్లె వెలుగు జనవరి23**
రబీ సీజన్ పంటలను రైతులు ఆన్లైన్ చేయాలని ఆలూరు ఏ డి ఏ. చెంగల రాయుడు, హోళగుంద వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని హోళగుంద, మార్లమడికి రైతు సేవా కేంద్రం పరిధిలోని పొలాల్లో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ వారు తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న, వరి, పప్పు సెనగ, వేరుశనగ పంటలను రైతులు ఈ నెల 31 లోపు గ్రామాల్లో రైతు సేవా కేంద్రం, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి ఈ-క్రాప్ లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ, గిట్టుబాటు ధర, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు వంటి రాయితీలు లభిస్తాయని తెలిపారు. నమోదు చేసుకోని వారికి రాయితీలు అందవని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెండి ఆశ చూపి రూ. 10.50 లక్షల టోకరా: వ్యాపారి మాయాజాలం!

**వ్యాపారి నమ్మబలికాడు.. కష్టార్జితాన్ని మింగాడు.. చివరకు బోర్డు తిప్పేసి పరారయ్యాడు! పాత బస్టాండ్ సమీపంలో భారీ మోసం పోలీసులను ఆశ్రయించిన బాధితుడు శివ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నమ్మకమే పెట్టుబడిగా సాగే వ్యాపార రంగంలో కొందరు కిలాడీలు అమాయకులను నిలువునా ముంచేస్తున్నారు. వెండి ఇప్పిస్తానని నమ్మబలికి ఓ వ్యాపారి ఏకంగా రూ. 10.50 లక్షలతో ఉడాయించిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. అసలేం జరిగింది?: స్థానిక పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన శివ, వెండి కొనుగోలు కోసం షాపు నంబర్ 18 పైన వ్యాపారం నిర్వహించే నితిన్ సంప్రదించారు. 6 కిలోల వెండి ఒప్పందంలో భాగంగా, నితిన్ మాటలను గుడ్డిగా నమ్మిన శివ.. ఈ నెల 24న రూ. 50 వేలు అడ్వాన్స్‌గా ఇచ్చారు. పది రోజుల్లో వెండి చేతికి వస్తుందని నితిన్ 'హామీ' ఇవ్వడంతో, సర్వం సిద్ధం చేసుకున్న బాధితుడు 27వ తేదీన మిగిలిన రూ. 10 లక్షలను కూడా నిందితుడి చేతిలో పెట్టాడు. ప్లాన్ ప్రకారం పరారీ: డబ్బు చేతికి అందగానే నితిన్ అసలు స్వరూపం బయటపడింది. 5వ తేదీన డెలివరీ ఇవ్వాల్సిన వ్యక్తి, 6వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. బాధితుడు కంగారుగా నిందితుడి ఇంటికి వెళ్లి విచారించగా, అసలు విషయం బయటపడింది. నితిన్ తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా పరారయ్యాడు. తన భార్య, పిల్లలు ఇక్కడే ఉన్నా.. నితిన్ ఎక్కడికి వెళ్ళాడనేది మాత్రం మిస్టరీగా మారింది. న్యాయం కోసం బాధితుడి ఆవేదన: మోసపోయానని గ్రహించిన శివ ఇప్పటికే టూ-టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్.ఐ.ఆర్ నమోదైంది. అయితే కేసులో పురోగతి లేకపోవడంతో, శుక్రవారం ఆయన డీఎస్పీని కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. "రెక్కాడించి సంపాదించుకున్న సొమ్మును మాయగాడు దోచుకున్నాడు.. ఆ నగదు లేదా వెండినైనా ఇప్పించి నన్ను ఆదుకోండి" అంటూ వేడుకుంటున్నారు. పోలీసులు ఈ 'మాయదారి' వ్యాపారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శనివారం 24-01-2026

## కొలిమిగుండ్లలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కొలిమిగుండ్ల మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ బాబు 42 సంవత్సరాలుపూర్తి చేసి 43వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కొలిమిగుండ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్ ఆవరణలో కేకులు కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంద విజయ్ మాట్లాడుతూ, నారా లోకేష్ బాబు రాష్ట్ర రాజకీయాల్లో యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. యువత, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం లోకేష్ బాబు చేపడుతున్న కార్యక్రమాలు భవిష్యత్తులో రాష్ట్రానికి దిశానిర్దేశం చేయనున్నాయని అన్నారు. అమరావతి రాజధాని పరిరక్షణ, అభివృద్ధి సంకల్పం, విద్యా వ్యవస్థ బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే స్పష్టమైన విజన్‌తో నారా లోకేష్ బాబు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించే నాయకత్వం లోకేష్ బాబుదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అందే రాము, గూడూరు నాగార్జున రెడ్డి, డిష్ గోపాల్, శేఖర్, బోయ రవి, ప్రసాద్ శర్మ, మద్దయ్య, ఆఫీస్ గోపాల్,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నారా లోకేష్ బాబుకు దీర్ఘాయుష్షు, రాజకీయ విజయాలు కోరుకుంటూ నినాదాలు చేశారు. వేడుకలు ఉత్సాహభరితంగా, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేలా సాగాయి.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రుద్రవరం.పల్లె వెలుగు:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి పురస్కరించుకొని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల చేత సుభాష్ చంద్రబోస్ కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేయించారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడినటువంటి ముఖ్య నాయకుడని, ఆజాద్ హిందూ ఫౌజ్ నేత జైహింద్ స్ఫూర్తి దాత సుభాష్ చంద్రబోస్ అని, స్వతంత్ర భారతం మన స్వప్నంగా బలంగా నమ్మి ప్రతి భారతీయుడు ఒక సైనికుడిగా మారి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించాలని నాకు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని అందిస్తానని పిలుపునిచ్చి ఆ దిశగా భారత సైన్యాన్ని తయారు చేసుకొని బ్రిటిష్ వారిని వణుకు పుట్టించి మన దేశం నుండి బ్రిటిష్ వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చి బ్రిటిష్ వారిని గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో ఒక కీలక ఘట్టంగా మారి మన స్వేచ్ఛను మనమే తీసుకోవాలని దేశభక్తి రగిలించి పరాక్రమ ధైర్యం సంకల్పం దేశభక్తి నిలువెత్తు రూపం సుభాష్ చంద్రబోస్ వారి జీవిత చరిత్ర నేటి విద్యార్థులకు ఆదర్శం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హుసేని, మహాలక్ష్మి, కైరుని సాబేగం, బిందు, షబానా, విజయలక్ష్మి, భాగ్యశ్రీ, విజయ మాధవి, శ్రావణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే చైతన్యం పెరగాలి




**పల్లె వెలుగు జనవరి 23**
డి. ఇందిర కుగ్రామం నుంచి విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి ఎస్ఎఫ్ఐలో నాయకురాలయ్యారు. లా పూర్తి చేసి పదేండ్లు అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేశారు. లాయర్స్ అసోసియేషన్ లో( ఐలు ) రాష్ట్ర కార్యదర్శిగా న్యాయవాద వృత్తిలో ఎదురవుతున్న సమస్యలపై పోరాడారు. సామాన్యులకు చట్టాల పట్ల అవగాహన కల్పించేందుకు బస్తీలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఎక్కడ అన్యాయం జరిగినా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీగా సీనియర్ న్యాయవాదులతో కలిసి పని చేశారు. న్యాయవాద వృత్తి ఆమెకు సంతృప్తి ఇవ్వలేదు. మహిళా హక్కుల కోసం కృషి చేస్తున్న ఐద్వాలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేయటం ప్రారంభించారు. సుమారు రెండున్నర దశాబ్దాల పాటు హైదరాబాదు నగరంలో ఐద్వా చేపట్టిన అనేక ఉద్యమాలలో పాల్గొంటూనే రాష్ట్ర కేంద్రంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ బాధ్యతల్లో ప్రముఖ పాత్ర వహించారు. ఈ నెల 25 నుండి 28 వరకు ఐద్వా అఖిల భారత మహాసభలు జరగబోతున్న సందర్భంగా తన అనుభవాలను ఇలా పంచుకున్నారు. ప్రపంచీకరణ తర్వాత మహిళలు ఇంటా బయట రకరకాల సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబాల స్థానంలో న్యూక్లియర్ కుటుంబాలు పెరగటం, పిల్లల పెంపకం, ఇంటి పని, బయట పని బాధ్యతలలో మహిళలు మూడు షిఫ్టుల పని భారం పెరిగింది. కుటుంబాలలో పిల్లలనుండి పెద్దల వరకు మాదకద్రవ్యాలు, మత్తు పానీయాలు, బెట్టింగులు, జూదం వంటి అవలక్షణాలు పెరిగాయి. మహిళలపై హింస పెరిగింది. అనేక కుటుంబాలలో కుటుంబ భారం మహిళలపై పడుతుంది. ఇంటిగుట్టు బయటపడుతుందని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే కుటుంబం ఆగమవుతుందని, ఆ ప్రభావం పిల్లలపై తీవ్రంగా ఉంటుందని మౌనంగా భరిస్తున్నారు. అమలు కాని చట్టాలు.. ఐద్వా నాయకత్వంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగా గ్రామీణ స్థాయి నుండి కేంద్రస్థాయి వరకు అనేక చట్టాలు సాధించుకున్నారు. అవి ప్రస్తుతం మనువాద పాలనలో ప్రమాదంలో పడ్డాయి. బాల్య వివాహ నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం నిర్భయ అత్యాచార నిరోధక చట్టం, కుటుంబ ఆస్తిలో సమాన ఆస్తి హక్కు చట్టం వంటివి అమలుకు నోచుకోవడం లేదు. విశాఖ కేసులో సుప్రీంకోర్టు లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. ఆ తీర్పును చట్టం చేయాలని ఐద్వా దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించింది. దాని ఫలితం 2013లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చింది. దీన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో, అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దాంతో ఐద్వానే చట్టంపై సదస్సులు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారాన్ని నిర్వహించింది. రాజకీయ పలుకుబడితో. జరిగిన నిర్భయ ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం వెంటనే వర్మ కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ దేశంలో మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలపై అధ్యయనం చేసి సమగ్రమైన రిపోర్టును ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న అత్యాచార నిరోధక చట్టంలోని లోపాలను సవరిస్తూ నిర్భయ అత్యాచార నిరోధక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. అయినా నేరాలు ఆగలేదు. పైగా డబ్బు, రాజకీయ పలుకుబడి ఉపయోగించి ప్రభుత్వమే వారిని నిర్దోషులుగా తప్పించే చర్యలకు పాల్పడుతోంది ఉన్నవా, బిల్కిస్ భాను, రెజర్ల కేసులలో యావర్జీవశిక్ష పడిన దోషులను నిర్దోషులుగా విడుదల చేయించింది. మహిళా కమిషన్ పనితీరు..సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాల కోసం మహిళా కమిషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఐద్వాగా ఒత్తిడి చేశాం. దాని ఫలితంగా జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ ఏర్పడ్డాయి. అయితే కమిషన్ చైర్మన్ నుండి సభ్యుల వరకు అధికార పార్టీ పక్షాన మాత్రమే పనిచేస్తున్నారు. చైర్మన్లు నిష్పాక్షికంగా, సమర్థవంతంగా పనిచేయటంలేదు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుల చర్చే లేదు. యువతను పక్కదారి పట్టిస్తున్న డ్రగ్స్, మత్తు పానీయాలు, ఫోర్న్ సైట్లు, మహిళలు బాలికలపై జరుగుతున్న నేరాలు, ట్రాఫికింగ్ మొదలైన అంశాలపై, నివారణా చర్యలపై ఏనాడు మహిళా కమిషన్ లో చర్చలు లేవు. మహిళా కమిషన్ పని తీరుపై ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. సమాజ మార్పు కోసం మహిళలు, యువతలో సమస్యలపై ప్రశ్నించే చైతన్యం పెరగాలి. అప్పుడే చట్టాల అమలు సాధ్యమవుతుంది. అందుకే ఐద్వా అఖిల భారత మహాసభల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలలో సెమినార్లు పెడుతున్నాం. అబ్బాయిలు, అమ్మాయిలకు జెండర్ సెన్సిటివిటీపై అవగాహన కల్పిస్తున్నాం. కుటుంబాల్లో పరిస్థితులు చూసి చాలా మంది యువత పెండ్లి, పిల్లల పట్ల విముఖత చూపిస్తున్నారు. ఇలాంటి ఆలోచనలు కుటుంబ వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తాయి. వీటన్నింటిపై అవగాహన కల్పించి యువతను సమాజ మార్పులో భాగస్వామ్యం చెయ్యాల్సిన అవసరం ఉంది. ఈ కృషిని ఐద్వాతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయాలి.
ఉచిత న్యాయ సలహా కేంద్రం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 31.2% మహిళలు ఏదో ఒక రూపంలో గృహహింసకు గురవుతున్నారు. మహిళా ఉద్యమాల ఫలితంగా 2013లో గృహ హింస రక్షణ చట్టం వచ్చినా అమలు చేయడం లోపభూయిష్టంగా ఉంది. పోలీస్ స్టేషన్ కి వెళ్ళినా న్యాయం జరగకపోగా చీత్కారాలు, అవమానాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. పోలీసులకు జెండర్ సెన్సిటివిటీ లేకపోవడంతో మహిళలు అనేకమంది కుటుంబ సమస్యల పరిష్కారం కాకపోవటంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా 1992లో మానికొండ సూర్యావతి, మోటూరు ఉదయం నాయకత్వన విజయవాడలో ఉచిత న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు చేసింది. ఆ అనుభవంతో హైదరాబాద్‌తో పాటు అనేక జిల్లాల్లో న్యాయ సలహా కేంద్రాలు ఏర్పడ్డాయి. నాటి నుండి వందలాది కేసులు పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ల నుండి కూడా ఐద్వా లీగల్ సెల్‌కు వెళ్ళండని పంపుతుంటారు. కౌన్సెలింగ్ సెంటర్స్ మహిళలకు భరోసా కల్గించాయి.

# లక్షలాది స్కూటర్లను వెనక్కి పిలిపించిన యమహా... కారణం ఇదే!

**పల్లె వెలుగు జనవరి 23**
3 లక్షలకు పైగా స్కూటర్లు వెనక్కి. ఫ్రంట్ బ్రేక్ భాగంలో లోపం గుర్తింపు. రే జెడ్ఆర్, ఫ్యాసినో హైబ్రిడ్ మోడళ్లపై ప్రభావం. లోపమున్న భాగాన్ని ఉచితంగా మార్చనున్న కంపెనీ. ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ యమహా మోటార్ ఇండియా ఓ కీలక ప్రకటన చేసింది. తమ పాపులర్ 125 సీసీ స్కూటర్లలో బ్రేక్ భాగానికి సంబంధించిన లోపం కారణంగా 3 లక్షలకు పైగా వాహనాలను స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. రే జెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్, ఫ్యాసినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్ మోడళ్లను వెనక్కి పిలుస్తున్నట్లు తెలిపింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం 3,06,635 స్కూటర్లపై ఈ రీకాల్ ప్రభావం చూపనుంది. 2024 మే 2 నుంచి 2025 సెప్టెంబర్ 3 మధ్య కాలంలో తయారైన వాహనాల్లో ఈ సమస్యను గుర్తించినట్లు యమహా పేర్కొంది. ఈ స్కూటర్లలోని ఫ్రంట్ బ్రేక్ కాలిపర్‌లో లోపం ఉన్నట్లు, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో దీని పనితీరు మందగించే అవకాశం ఉందని వివరించింది. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందునే ఈ రీకాల్ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. సమస్య ఉన్నట్లు గుర్తించిన వాహనాల యజమానులకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తామని తెలిపింది. వారు తమ సమీపంలోని యమహా ఆథరైజ్డ్ షోరూంను సంప్రదించి, లోపమున్న బ్రేక్ భాగాన్ని ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా మార్చుకోవచ్చని సూచించింది. ఈ రీకాల్ ప్రక్రియ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు యమహా ఇండియా తెలిపింది. వినియోగదారుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యత అని, అందుకు కట్టుబడి ఉన్నామని కంపెనీ పునరుద్ఘాటించింది.




# మెదక్ జిల్లా మండలంలోని కంకోలు వద్ద గల వొక్సన్ యూనివర్సిటీలో చోరీ

మెదక్ జిల్లా మండలంలోని కంకోలు వద్ద గల వొక్సన్ యూనివర్సిటీలో చోరీ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు ఎస్పై రాజేష్ నాయక్ పేర్కొన్నారు. కంకోలు వద్ద గల వొక్సన్ యూనివర్సిటీలో సెక్యూరిటీ గార్డుకు 20 వేల రూపాయలు చెల్లించి.. అతని సహకారంతో యూనివర్సిటీలోకి ప్రవేశించి ఎలక్ట్రిక్ వైర్ బాక్సులు సీలింగ్ ఫ్యాన్లు వంట సామాగ్రిని చోరీ చేశారని చెప్పారు. కేతావత్ పద్మ, రమావత్ జ్యోతి,నేనావత్ విజయ,మూడవత్ లక్ష్మి, నేనావత్ అనిత, వాహన డ్రైవరు నెనావత్ చందర్ లపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1


# రెండో టీ20లో టీమిండియా సూపర్ విక్టరీ -కివీస్ బౌలర్లను ఉతికారేశారు!

**న్యూజిలాండ్‌తో రెండో టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం**

**209 పరుగుల భారీ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే ఛేదించిన టీమిండియా**

**పల్లె వెలుగు జనవరి 23**




విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడిన ఇషాన్ కిషన్ (76), సూర్యకుమార్ (82). ఈ విజయంతో టీ20 సిరీస్ లో టీమిండియా 2-0తో ఆధిక్యం. తొలుత కివీస్ 208 పరుగులు.. కెప్టెన్ శాంట్నర్ మెరుపు ఇన్నింగ్స్. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (82లి), వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (76) సృష్టించిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు చేతులెత్తేశారు. ప్రత్యర్థి నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ గెలుపుతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. అనంతరం 209 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంజూ శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరడంతో జట్టు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ తనదైన శైలిలో బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 32 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 76 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 122 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి భారత విజయాన్ని ఖాయం చేశారు. ఇషాన్ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (18 బంతుల్లో 36 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్సులు) కూడా దూకుడుగా ఆడటంతో భారత్ మరో 28 బంతులు మిగిలి ఉండగానే సునాయాసంగా విజయాన్ని అందుకుంది. చివరి వరకు క్రీజులో నిలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫ్ఫీ, ఇష్ సోధీ తలో వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. కివీస్ ఇన్నింగ్స్‌లో రచిన్ రవీంద్ర (26 బంతుల్లో 44; 2 ఫోర్లు, 4 సిక్సులు) టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (27 బంతుల్లో 47 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టు స్కోరును 200 పరుగులు దాటించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 35 పరుగులిచ్చి 2 వికెట్లతో రాణించగా, హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే తలో వికెట్ పడగొట్టారు.

# అరాచకం బంగ్లాదేశ్‌లోని పరిస్థితిపై షేక్ హసీనా తీవ్ర ఆందోళన




**దేశంలో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయన్న షేక్ హసీనా**

**పల్లె వెలుగు జనవరి 23**

ఒకప్పుడు శాంతియుత బంగ్లాదేశ్, ఇప్పుడు హింస, భయం, విధ్వంసాన్ని ఎదుర్కొంటోందని వ్యాఖ్య. హింసాత్మక పాలనకు ముగింపు పలకడానికి పోరాటం చేయాలని పిలుపు. బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దేశాన్ని అరాచకంలోకి నెట్టివేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ప్రజాస్వామ్యం ఇప్పుడు రక్తంతో తడిసి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశం చీకటి రోజుల్లో ఉందని ఆమె అన్నారు. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శాంతియుత దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు తీవ్రమైన హింస, భయం, విధ్వంసాన్ని ఎదుర్కొంటోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ఏడాదిన్నర క్రితం జరిగిన కుట్ర తర్వాత దేశం భయాందోళనలకు గురైందని అన్నారు. ఎక్కడ చూసినా అణిచివేత ఉందని, స్వేచ్ఛ కనుమరుగైందని ఆమె మండిపడ్డారు. సంస్థలు బలహీనపడగా, మతతత్వ శక్తులు రెచ్చిపోతున్నాయని విమర్శించారు. మహిళలపై హింస, లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగాయని ఆమె ఆరోపించారు. బంగ్లాదేశ్ ఇప్పుడు రక్తంతో తడిసిన ప్రాంతంగా మారిందని వాపోయారు. సంక్షోభ సమయంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, హింసాత్మక పాలనకు ముగింపు పలకడానికి పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. దక్షిణాసియా ఫారెన్ కరస్పాండెట్స్ క్లబ్ ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఈ మేరకు ఆడియో సందేశం ఇచ్చారు.

# తెలుగుతనానికి వన్నెలద్దిన కొంటె బొమ్మల బాపు

**పల్లె వెలుగు జనవరి 23**



తెలుగుతనానికి వన్నెలద్ది.. తన కొంటె బొమ్మలతో తెలుగు సంస్కృతిలో భాగమైన చిత్రకారుడాయన. ప్రత్యేక శైలితో బొమ్మలు గీయడంలో తనకంటూ ఇమేజ్‌ను సాధించుకున్నారు. ఆయనే తెలుగునాట పేరెన్నికగన్న బహుముఖ ప్రజాశాలి బాపు. చిత్రకారుడిగా, సినీ దర్శకుడిగా, తెలుగు రచయితగా, కార్టూనిస్ట్‌గా గుర్తింపు పొందిన బాపు.. గీత, రాత, తెలుగువారి సంస్కృతిలో భాగమయ్యాయి. ఆయన గీసిన బొమ్మలు ప్రచురించని తెలుగు పత్రికలు అరుదు. ఆయన వేసిన కార్టూనులూ, పుస్తకాల ముఖ చిత్రాలూ లెక్కకు మించి ఉంటాయి. ఈ నెల 15న ఆయన 92వ జయంతి సందర్భంగా బాపు జ్ఞాపకాలు కొన్ని మీకోసం..బాపు 1933లో డిసెంబరు 15వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. ఆయన అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. బాపు 1955లో మద్రాసు విశ్వవిద్యాలయం నుండి లా పట్టా పుచ్చుకున్నారు. అదే ఏడాది ఆంధ్ర పత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు. కార్టూన్ రంగం. కార్టూన్ రంగంలో బాపు ముట్టుకోని అంశం గానీ, చూడని కోణం గానీ లేదు. బాపు ఎవరితోనైనా మాట్లాడుతుంటే వారు అడిగిన ప్రశ్నకి రెండు మూడు భావాలు జవాబులుగా పుట్టుకొస్తాయి. వాటిని అణచుకొని అవసరమైన ఒక్క భావాన్నే పైకి ప్రకటించేవారు. మిగిలిన రెండూ వెటకారమో చమత్కారమో అయి ఉంటాయి. అంత స్పాంటేనియస్‌గా జోకులు ఆయనకి బుర్రలో ఎలా తట్టేస్తుంటాయో ఆశ్చర్యం. బాపు ఒకసారి వేసిన బొమ్మ నచ్చక మళ్లీ మళ్లీ వేస్తుంటారు. వేగంగా వచ్చే గీతని కూడా శ్రద్ధగా జారవిడుస్తారు. బొమ్మంతా అద్భుతంగా పూర్తి చేసినా అసంతృప్తిగా 'ఇంతకన్నా రాదు' అని కాంప్రమైజ్ అవుతారు. అలా 'బుడుగు' ప్రతి ఎడిషన్‌కి బొమ్మలు మారుస్తూ మూడు నాలుగుసార్లు వేశారు. బాపుగారు బ్రష్‌ని ఎంత అందంగా నడిపిస్తారో కలంతో కూడా అంత కళనీ కురిపిస్తారు. అడిగినవారికి బొమ్మ వేసి పోస్ట్ చేసేసినా మర్నాడు మరో బొమ్మ వేసి 'నిన్న వేసిన బొమ్మ బాగోలేదు ఇది వేసుకోండి' అన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. చిత్రకళ. బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితంకాలేదు. 1945 నుండి బాపు చిత్రాలనూ, వ్యంగ్యచిత్రాలనూ, పుస్తకాల ముఖచిత్రాలనూ, పత్రికల ముఖచిత్రాలనూ, కథలకు బొమ్మలనూ, విషయానుగుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశాడు. కొత్త రచయితలూ, ప్రసిద్ధ రచయితలూ, పురాణాలూ, జీవితమూ, సంస్కృతీ, రాజకీయాలూ, భక్తీ, సినిమాలూ అన్ని రంగాలలో ఆయన గీతలు వాసికెక్కాయి. ఆయన చిత్రాలతో ఉన్న శుభాకాంక్ష పత్రికలు (గ్రీటింగ్ కార్డులు), పెళ్ళి శుభలేఖలూ కళాప్రియులు కోరి ఏరుకుంటారు. బాపు రాత కూడా అంతే. ఇంతవరకూ తెలుగునాట ఎవరి చేతి రాతకూ ఆ ప్రాముఖ్యత అందలేదు. తెలుగులో బాపు అక్షరమాల (ఫాంట్) ఎన్నో డి.టి.పి సంస్థలూ, ప్రచురణా సంస్థలూ వాడుతుంటాయి. బాపు కొతకాలం జె.వాల్టర్ థామ్సన్ సంస్థలోనూ, ఎఫిషియెంట్ పబ్లికేషన్స్‌లోనూ, ఎఫ్.డి. స్టీవార్ట్స్ సంస్థలోనూ పనిచేశాడు. ఆయన కృషిలో సహచరుడైన ముళ్ళపూడి వెంకటరమణ రూపొందించిన 'బుడుగు' పుస్తకం ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఆయన చిత్రాలు దేశదేశాలలో ఎన్నో ప్రదర్శనలలో కళాభిమానుల మన్ననలందుకొన్నాయి. ఆంధ్ర పత్రిక రాష్ట్రంలోని ప్రముఖ వ్యక్తుల పేర నిర్వహించిన శీర్షికకు రేఖా చిత్రాలను బాపునే గీసారు. మరో పత్రిక బాపు గీసిన బొమ్మకు కథను రాసే పోటీని నిర్వహించింది. 1974లో ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలలో పిల్లల కోసం రామాయణాన్ని తనదైన శైలిలో బొమ్మలతో చెప్పారు. దీనికి కొనసాగింపుగా మహాభారతంను, శ్రీకృష్ణలీలలను కూడా తయారు చేసారు.

# మహిళ భద్రత సాధికారత అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై



**సి బెళగల్ పల్లె వెలుగు జనవరి 23**

ఉన్నత అధికారుల సూచనల మేరకు శుక్రవారం సి.బెళగల్ మండలంలోని బ్రాహ్మణ దొడ్డి బురాన్ దొడ్డి గ్రామాలలో మహిళల భద్రత, మహిళలు సాధికారత గురించి బెలగల్ ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళల మీద జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. వాటి నుండి ఏ విధంగా జాగ్రత్తపడాలో పలు సూచనలు చేసి వాటిని అధికమించే భాగంలో డైల్ 112, డైల్ 1930, ఉమెన్ హెల్ప్ డెస్క్ వంటి సేవల ద్వారా పోలీసులు మహిళలకు కల్పిస్తున్న భద్రత గురించిన విషయాలపై మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో సి బెలగల్ ఎస్సై తోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నారాయణ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**ఆదోని పల్లె వెలుగు జనవరి 23**



ఈరోజు స్థానిక నారాయణ పాఠశాలలో, ఈరోజు వసంత పంచమి వేడుకను పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మానికి రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వసంత పంచమి విశిష్టతను గురించి మాట్లాడారు. సరస్వతి దేవిని మాఘ పంచమి నాడు శ్రీ పంచమి పేరిట ఆరాధిస్తారు, సర్వవిద్యలకు ఆధారం వాగ్దేవే కను క చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారని, సంగీత నృత్య సాహిత్యాలకు కూడా ఈ దేవియే మూలం కనుక ఈ తల్లిని నృత్య కేళీ విలాసాలతో స్తుతిస్తారు అని అనేక విలువైన విషయాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ, మాఘమాసం ఆధ్యాత్మికంగా ఎంతో శక్తివంతమైన, పవిత్రమైన మాసం. ఈ మాసంలో అనేక ముఖ్యమైన పండుగలు వస్తాయి వాటిలో ముఖ్యమైనది వసంత పంచమి ఈరోజే చదువుల తల్లి సరస్వతి దేవి అవతరించినట్లు మన పురాణాలు చెబుతున్నాయి, కనుక ఈరోజు చాలా విశిష్టమైనటువంటి రోజు అని తెలియజేసింది, తదనంతరం సరస్వతి దేవికి పూజా కార్యక్రమాలు జరిపించి పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి హై స్కూల్ జడ్ సి శ్రీహరి రెడ్డి, ఈఛాంప్స్ జెడ్ సి ప్రియాంక మేడం, ఈ కిడ్స్ జెడ్ సి జేబా మేడం హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

**అశ్వారావుపేట పల్లె వెలుగు జనవరి 23**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,దాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది అని ఎలక్షన్ డీటీ హుస్సేన్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక


అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

శనివారం 24-01-2026


## 'జన నాయక్' కర్పూరీ ఠాకూర్





**పల్లె వెలుగు జనవరి 23**

తెలంగాణ సంస్కృతి ఉత్సవాల టిక్కెట్లు. "సంకల్పం గట్టిదయితే కొండలు కూడా పిండిగా మారిపోతాయి" అన్న మాటను అక్షరాల నిజంచేసే మహోన్నతులు కొందరే ఉంటారు. ఆ కొందరిలో నిజాయితీ, నిబద్ధత, సంకల్పసిద్ధి అనే శ్వాసగా జీవించిన ప్రజా నాయకుడు, వెనుకబడిన వర్గాల ఉద్యమ నాయకుడు, అత్యంత ప్రభావిత వ్యక్తి కర్పూరీ ఠాకూర్. ఎందరో ఉద్యను ముఖ్య మంత్రులకు, ఉద్యమకారులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ఎందరితో సమయం, అవకాశం వచ్చినా చేయని పనిని దొరికిన ఆ కొంచెం అవకాశాన్నే జనం మేలుకోసం ఉపయోగించాడు. అనుకున్నది సాధించి ఎందరో ఉద్యమకారులకు దారిదీపమయ్యాడు. మాకూ ఉన్నది పాలించే ప్రతిభ అని నిరూపించాడు. తనకు దక్కిన మూడేండ్ల ముఖ్యమంత్రి రెండుదఫాల అవకాశాన్ని క్షణం కూడా వృథా పోనివ్వకుండా కాలంపై స్వారీచేసి అనుకున్నది సాధించాడు. కర్పూరీ ఠాకూర్ బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిలా పతాంజి గ్రామంలో 1924 జనవరి 24న నాయీబ్రాహ్మణ కులంలో జన్మించాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. ఆ ఉద్యమం రగిలించిన వేడి భారతీయ వెనుకబడిన తరగతుల, కులాల చైతన్యానికి రాజ్యాధికారానికి ఇందనంగా పనిచేసింది. ఆ ఆశయమే అతన్ని 1970–71, 1977–79 మధ్య కాలాల్లో బీహార్ రాష్ట్ర ముఖ్య మంత్రిని చేసింది. భారత రాజ్యాంగం, అంబేద్కర్ స్ఫూర్తితో తాను ముఖ్యమంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు చేసి చూయించాడు. తాను ముఖ్యమంత్రిగా కేవలం తక్కువే కాలమే అధికారంలో ఉన్నప్పటికీ ముంగేరి రాత కమిషన్ చూయించిన విధంగా బీసీ రిజర్వేషన్ పూర్తి కోటాను దేశంలో మొట్టమొదట తమ రాష్ట్రంలో అమలు చేసి చూపించాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం విధించి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాడు. పదవ తరగతిలో అవసరం లేని ఆంగ్లభాషను రద్దు చేశాడు. రైతులకు మేలుచేయని పన్నులను రద్దుచేసి రైతు బాంధవుడు అనిపించుకున్నాడు. ఇన్నిగొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన ప్రజల మనిషికి 'జననాయక్' అనే బిరుదు ఇచ్చి గౌరవించారు.సొంత ఇల్లులేని నిస్వార్థజీవి, తాను అత్యున్నత పదవులు చేపట్టినా తన కుటుంబాన్ని, కులాన్ని ఏనాడు చిన్నచూపు చూడని, నిర్లక్ష్యం చేయని నిరాడంబర జీవి. దేశంలో ఆయన తర్వాత ఉద్యమనాయకులైన లాలూ ప్రసాద్‌యాదవ్, మూలాయం సింగ్ యాదవ్, నితీష్ కుమార్ తదితరులకు సిద్ధాంత భూమిక అందించిన గొప్ప ఉద్యమకారుడు. కర్పూరీ ఠాకూర్ నిజాయితీ, నిస్వార్థ సేవకు భారత ప్రభుత్వం 2024లకు గాను ప్రతిష్టాత్మకమైన భారతరత్న బిరుదు ప్రదానం చేసింది. ఒక్క పదేళ్లు అతనికి కాలం అవకాశమిస్తే భారతదేశ బడుగు బలహీన వర్గాలం జీవితాల రూపరేఖలు మారిపోయేవి. 1988లో ఆయన మరణించినా ఇప్పటికీ ఇతని ఉద్యమ బీజం దేశమంతా శాఖోపశాఖలుగా విస్తరించింది. వెనుకబడిన తరగతుల ఉద్యమ వృక్షానికి తల్లివేరులాంటి వాడు కర్పూరీ ఠాకూర్.

## ప్రభుత్వ రంగం పరిరక్షణ సవాళ్లు

**పల్లె వెలుగు జనవరి 23**

'ప్రభుత్వ రంగం పుట్టింది చావడానికే.'




ఈ మాటలన్నది ఎవరో కాదు, సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడీ! పట్టువదలని విక్రమార్కుడులాగా, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోనున్న యూని యన్ ప్రభుత్వం అదేపనిలో ఉన్నది. రాష్ట్రంలో ప్రభుత్వరంగ పరిశ్రమలను గమనిస్తే ఈ విషయం స్పష్టంగానే అర్థమవుతుంది. ప్రయివేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, మూసివేతలు లాంటి రకరకాల రూపాలలో ప్రభుత్వరంగ సంస్థలను నీరుగార్చుతున్నారు. మరోవైపు వీటి పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడే అవకాశం లేకుండా కార్మికోద్యమానికి చేతులు కట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారు.అందులో భాగమే గత నవంబరు 21 నుంచి అమలులోకి వచ్చిన లేబర్‌కోడ్స్. ప్రభుత్వ రంగం, ప్రయివేటు, సహకార రంగాలన్న తేడాలేదు. సంఘటిత రంగమూ, అసంఘటిత రంగమూ అన్న దానితో సంబంధం లేదు. అన్ని రంగాల కార్మికుల హక్కులు హరించడమే లేబర్‌కోడ్స్ లక్ష్యం. వీటికి సైద్ధాంతిక పదును పెట్టడమే 'శ్రమశక్తి నీతి –2025'. ఇది కత్తికి తేనె పూయటం లాంటిదే! ప్రభుత్వరంగ సంస్థలను తొలి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయాలన్నారు. ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ అంత్యక్రియల గురించి మాట్లాడుతున్నారు. ఈ మార్పు ప్రభావం తీవ్రంగానే ఉన్నది. పాలకుల విధ్వంసకర విధానాల ఫలితంగానే రాష్ట్రంలోని ప్రభుత్వరంగ పరిశ్రమలు కుంగి, కృషించిపోతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో, సామాజిక బాధ్యతలో కీలకపాత్ర పోషించిన సంస్థలు బలహీనపడుతున్నాయి. వీటిస్థానంలో ప్రయివేటు సంస్థలు బలపడ్డాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిస్థితి పూలమ్ముకున్నచోట కట్టెలమ్ముకున్నట్టు తయారవుతున్నది.

## మంత్రివర్యులు నారాలోకేష్ కి జన్మదిన వేడుకలు







**నందవరం పల్లె వెలుగు జనవరి 23**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కాశీంవలి ఆధ్వర్యంలో మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ నాయకులు కేట్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నందవరం మండల అధ్యక్షులు కాశీంవలి మాట్లాడుతూ ఎన్నో అవమానాలను, అవరోధాలను ఎదుర్కొని యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారన్నారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు అనేక కంపెనీలను ఒప్పించి పరిశ్రమలను తీసుకురావడంలో లోకేష్ పాత్ర అభినందనీయమని అన్నారు. తాత స్వర్గీయ నందమూరి తారకరామారావు తో పాటు తండ్రి గారైన సీఎం నారా చంద్రబాబు నాయుడు కి తగ్గ తనయుడిగా తనదైన శైలిలో పార్టీని, పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న మంత్రి నారా లోకేష్ కి నందవరం మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల పరిధిలో గల అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

**పల్లె వెలుగు జనవరి 23**



రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారు. గ్రామ, మండల, జిల్లా పార్టీ కార్యాలయాల్లో కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఆలయాల్లో లోకేశ్ పేరు మీద ప్రత్యేక పూజలు చేయించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. టీడీపీ శ్రేణులు రక్తదానం చేశారు. గ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, నాయకులు పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, మాదంశెట్టి నీలబాబు, డాక్టర్ నారాయణరావు, తదితరులు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ. టీడీపీ శ్రేణుల రక్తదానం. అనకాపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారు. గ్రామ, మండల, జిల్లా పార్టీ కార్యాలయాల్లో కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఆలయాల్లో లోకేశ్ పేరు మీద ప్రత్యేక పూజలు చేయించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. టీడీపీ శ్రేణులు రక్తదానం చేశారు. గ్రామాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనకాపల్లిలో టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన లోకేశ్ జన్మదిన వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు పాల్గొని కేక్ కట్ చేశాఆరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడేందుకు నారా లోకేశ్ యువగళం పేరుతో సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి కూటమి అధికారంలోకి రావడంతో తీవ్రంగా కృషిచేశారని కొనియాడారు. ఏడాదిన్నర పాలనలోనే తండ్రి చంద్రబాబుకు తగ్గ తనయుడిగా నిరూపించుకున్నారని అన్నారు. ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, పలు రకాల పరిశ్రమలను తీసుకురావడం ద్వారా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి లోకేశ్ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని ప్రశంసించారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 23**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే నివాసంలో యువనాయకులు, యువగళం రథసారథి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీఎలక్ట్రానిక్స్‌విద్యహెచ్ఆర్ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే, అనాథ పిల్లలు మరియు పేద ప్రజల కోసం భోజన ఏర్పాట్లు చేశారు మరియు నందవరం మండల కేంద్రంలో పేదలకు, వృద్ధులకు ఉచితంగా చీరలు, దుప్పట్లు, వికలాంగులకు బట్టలు పంపిణీ చేసి లోకేష్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ యువత ఆశల ప్రతీకగా, స్పష్టమైన దూరదృష్టితో, సాంకేతికతను ప్రజాసేవకు అనుసంధానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ప్రశంసించారు. విద్య, ఉపాధి, ఐటీ రంగాల్లో తీసుకుంటున్న సంస్కరణలు భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , ఏఎంసీ చైర్మన్, మూడు మండలలు మరియు పట్టణ కమిటీ సభ్యులు, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, పీఏసీఎస్ సభ్యులు, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, గ్రామ & వార్డు నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com